దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 258 | ది. 20-12-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# పార్లమెంటులో ఉద్రిక్తత.. రాహుల్ గాంధీ సస్పెండ్ !



**న్యూఢిల్లీ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** పార్లమెంటు ఆవరణలో జరిగిన తోపులాటపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తోటి ఎంపీలపై దాడి చేసిందుకు స్పీకర్ ఓంబిర్లా కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని సస్పెండ్ చేయాలని ఆయన యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు ప్రాంగణంలో గురువారం ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. అధికార, విపక్ష ఎంపీల మధ్య తోపులాట చేసుకోవడంతో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. విపక్ష నేత రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని బీజేపీ ఆరోపిస్తోంది. అయితే పార్లమెంటు ఆవరణలో జరిగిన ఈ తోపులాటపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తోటి ఎంపీలపై దాడి చేసిందుకు స్పీకర్ ఓంబిర్లా కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని సస్పెండ్ చేయాలని ఆయన యోచిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఈ ఘటనపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కూడా స్పందించారు. కాంగ్రెస్ ఎంపీలు దాడి చేశారని, ఇద్దరు ఎంపీలను తోసేశారంటూ ఆరోపించారు. ప్రతాప్ సింగ్ సారంగీ, ముఖేష్ రాజ్‌పుత్‌లకు తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. రాహుల్ గాంధీపై తగిన చర్యలు తీసుకుంటామని.. గాయపడిన ఎంపీలకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇదిలాఉండగా రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. రాజ్యాంగ నిర్మాణ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలు నిరసనలు చేపట్టారు. అదే సమయంలో ఎన్డీయే కూటమి ఎంపీలు కూడా అక్కడికి వచ్చారు. తమని లోపలికి వెళ్లనియకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని బీజేపీ ఆరోపించింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి.ఈ గందరగోళంలో బీజేపీ ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయాలపాలయ్యారు. దీంతో వీళ్లిద్దరిని ఆస్పత్రికి తరలించారు. మరోవైపు అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించేలా మాట్లాడారని.. వెంటనే ఆయన్ని కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని విపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా అంబేద్కర్‌ను అవమానించిందంటూ ఎన్డీయే నేతలు కూడా కౌంటర్లు ఇస్తున్నారు.

# ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక బిల్లులకు ఆమోదం..






**అమరావతి,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం) ఉదయం 11 గంటలకు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇరవై ఒక్క అంశాలు ఏజెండాతో ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి పనులను రద్దుచేసి తిరిగి మాడిఫై చేసిన ఐదు పనులకు రీ టెండర్ పిలిచేందుకు, అగ్రిమెంటు గడువు పొడిగించేందుకు క్యాబినెట్‌లో ఆమోదించారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజినీరింగ్ పనులకు రూ.8821 కోట్లు పరిపాలన అనుమతులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో 25 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు రూ.24316 కోట్లు మంజూరుకు ప్రతిపాదనకు ఆమోదించారు. 176 మంజూరు కేడర్ స్ట్రెంత్‌ను నూతనంగా ఏర్పాటైన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదించారు.

**అమోదించిన కీలక బిల్లులివే..** ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ అమరావతి అభివృద్ధికి హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు కేఎఫ్ డబ్ల్యు నుంచి రూ.16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం. ఏపీ రిసర్వే ప్రాజెక్టుకు సంబంధించి గ్రామ కంఠం భూముల సర్వే కోసం తీసుకున్న 679 సూపర్ న్యూమరి డిప్యూటీ తహసీల్దార్‌లను మరో రెండేళ్లు కొనసాగించేందుకు అనుమతి ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి ఓకే చెప్పిన క్యాబినెట్ స్టాంప్ డ్యూటీ మినహాయింపులకు ఆమోదం.. ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు కర్నూలు రూరల్ మండలంలో బి టాండ్రపాడు గ్రామంలో కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్‌లో ఆమోదం వరద బాధితులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపులు చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం ధాన్యం కొనుగోలుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు అదనంగా మరి రూ.1000 కోట్లు రుణం జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకొని పౌరసరఫరాల శాఖకు బదిలీ చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదం పోలవరం కొత్త టెండర్లకు అనుమతి.. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒప్పందం ఇప్పటికే గడువు ముగిసినందున టెండర్లు పిలవడానికి క్యాబినెట్‌లో అనుమతి. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ, ఎన్ఆర్ఈడీసీఏపీ జాయింట్ వెంచర్ ప్రతిపాదనకు క్యాబినెట్లో ఆమోదం. ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూలు, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, నోట్ బుక్కులు, ప్రాక్టికల్ రికార్డుల కోసం రూ.32 కోట్ల 45 లక్షల 88వేల 679కు క్యాబినెట్‌లో పరిపాలనా అనుమతి మంజూరు. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ డిసెంబర్ 2024 నుంచి మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు కేటాయింపునకు క్యాబినెట్‌లో పరిపాలన అనుమతి.

# తెలంగాణ కవులారా.. మీ కలాలకు పదును పెట్టండి: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** చరిత్రలో ఎప్పుడూ గెలిచిన వాళ్లు రాసుకునేదే చరిత్రగా ఉంటోంది.. కానీ, పోరాటంలో అమరులైన వారి గురించి కొంత నిర్లక్ష్యం, సమాచార లోపం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అది.. సాయుధ రైతాంగ పోరాటమైనా తొలి, మలి తెలంగాణ ఉద్యమమైనా.. సమిధలైన, అమరులైన వారి చరిత్ర కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారి గురించే ఎక్కువ చర్చ జరుగుతోందన్నారు. చరిత్రకారులు వాస్తవాలను లిఖించకపోతే వారికి అన్యాయం జరగడంతో పాటు, సమాజానికి అసంపూర్తి సమాచారం చేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ కవులు, కళాకారులు తమ కలాలకు పదును పెట్టాలని, గళాలను విప్పాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 'హైదరాబాద్ బుక్ ఫెయిర్- 2024'ను గురువారం సాయంత్రం సీఎం ప్రారంభించి ప్రసంగించారు. "తెలంగాణ ఉద్యమంలో అనేక మంది కవులు, కళాకారులు మనకు స్ఫూర్తినిచ్చారు. మలిదశ ఉద్యమంలో అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న, బండి యాదగిరి, గూడ అంజయ్యలాంటి ఎంతో మంది కవులు వారి సాహిత్యం ద్వారా పోరాటాలను నిర్మించడమే కాకుండా మా లాంటివారు వేదికలపై మాట్లాడేందుకు ఎంతో స్ఫూర్తినిచ్చారు. ఇలాంటి పుస్తక ప్రదర్శన మన చరిత్రను భవిష్యత్ తరాలకు చేరవేసేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. నిజమైన చరిత్రను భావితరాలకు అందించే ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం ఇస్తుంది" అని సీఎం ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, బుక్ ఫెయిర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

- పలు కీలక అంశాల పై చర్చ



**అమరావతి,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పురపాలకశాఖ మంత్రి నారాయణతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ నిర్వహణ, తదితర కీలక అంశాల పై అబ్దుల్ అజీజ్ చంద్రబాబు తో చర్చించారు. వక్ఫ్ బోర్డ్ నిర్వహణ తో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అబ్దుల్ అజీజ్ కు చంద్రబాబు సూచించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్ ఎం డీ ఫరూక్ లతో భేటీ అయ్యారు.

# ఎమ్మెల్సీ సీటు కోసం టీడీపీలో తీవ్రమైన పోటీ.. రేసులో ఉన్నది ఎవరెవరు? చంద్రబాబు లెక్కలేంటి?

**విజయవాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** వైసీపీలో ఎమ్మెల్సీల అసంతృప్తి రాగాలు.. తెలుగుదేశం తమ్ముళ్ల ఆశావహుల్లో జోష్ నింపుతున్నాయి. మరోవైపు కొందరు ఎమ్మెల్సీల పదవీకాలం దగ్గర పడుతుండడంతో ఆశావహుల ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈసారి ఎమ్మెల్సీ సీటు తెచ్చుకోవాలని ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మరి హైకమాండ్ దగ్గర ఉన్న లెక్కలేంటి? ఎవరెవరికి ఎమ్మెల్సీ సీట్లు కట్టబెడుతుంది? ఎవరిని హోల్డ్‌లో పెడుతుంది? మండలిలో బలం కోసం **కూటమి సర్కార్ ఆపరేషన్ ఆకర్ష్ ఫలిస్తుందా..** టీడీపీలో ఎమ్మెల్సీ ఆశావహులు జోష్ ఊపందుకుంది. వైసీపీలో ఇమడలేమంటూ ఇప్పటికే నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరో 8మంది ఎమ్మెల్సీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. వీళ్లు ఏ క్షణమైనా వైసీపీకి గుడ్‌బై చెప్పొచ్చు. ఈ జంపింగ్‌లు ఇప్పుడు టీడీపీ తమ్ముళ్లకు వరాలుగా కనిపిస్తున్నాయి. ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ సీట్లలో సెటిల్ అవ్వాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

**15 ఎమ్మెల్సీ స్థానాల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం..** మరోవైపు మార్చిలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీ కాలం ముగియనుంది. మెత్తంగా 15 ఎమ్మెల్సీ స్థానాల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. జనసేన నుంచి పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించడంతో ఆ పార్టీ నుంచి నాగబాబు ఎమ్మెల్సీ బెర్తు ఖరారైపోయినట్టే.. ఇక తెలుగుదేశం నుంచి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అధినేత చంద్రబాబు కొందరు ముఖ్యనేతల్ని విడివిడిగా పిలిచి మాట్లాడుతుండటంతో.. ఎవరికి మండలిలో బెర్త్ కన్‌ఫామ్ అవుతుందనేది సస్పెన్స్‌గా మారింది. వైసీపీలో ఉండలేమంటూ పార్టీకి, ఎమ్మెల్సీ పదవులకు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. వీరిలో ముగ్గురు రాజీనామాలు చేసి దాదాపు 3 నెలలవుతోంది. మండలి ఛైర్మన్ వీటిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తమ రాజీనామాలు ఆమోదించాలంటూ ఛైర్మన్‌ను వ్యక్తిగతంగా కోరడంతో పాటు గత మండలి సమావేశాల్లో సైతం నిరసన తెలిపారు. వచ్చే సమావేశాల్లోపు రాజీనామాలపై ఛైర్మన్ నిర్ణయం తీసుకోకుంటే మరికొందరు వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీలు కలిసి మండలి ఛైర్మన్‌పై




అవిశ్వాసం పెట్టే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**వైసీపీ బలాన్ని గణనీయంగా తగ్గించడం పక్కా..!** ప్రస్తుతం శాసనమండలిలో కూటమికి మెజార్టీ లేదు. వైసీపీ అసంతృప్తుల రాజీనామాలు, మార్చిలో ఏర్పడే ఖాళీలతో వైసీపీ బలాన్ని గణనీయంగా తగ్గించడం పక్కాగా కనిపిస్తోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ 2 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవ్వడంతో టీడీపీ ఇద్దరు అభ్యర్థుల్ని ప్రకటించింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు పేరాబత్తుల రాజశేఖర్.. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల అభ్యర్థిగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు.

**పొత్తుల సద్దుబాట్లతో సీట్లు కోల్పోయిన వారికి ఈసారి ప్రయారిటీ..!** మిగిలిన ఖాళీల విషయానికొస్తే.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత ఉన్నా.. పొత్తుల సద్దుబాట్లతో సీట్లు కోల్పోయిన వారికి ఈసారి ప్రయారిటీ ఇవ్వనున్నారు. నామినేటెడ్ పదవులు, టీటీడీ పాలక మండలిలో చోటు దక్కని వారి జాబితాను కూడా పరిశీలిస్తున్నారు. పిఠాపురం టీడీపీ నేత వర్మ, మాజీ మంత్రులు జవహర్, దేవినేని ఉమ, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, నల్లపాటి రాము, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ వెంట ఉండి గట్టిగా పోరాడిన మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్థన్, బుద్ధా వెంకన్న, అంగర రామ్మోహన్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మూడు రాజధానుల బిల్లు శాసనమండలిలో ఆమోదం పొందకుండా క్లిష్ట సమయంలో వీరు గట్టిగా నిలబడ్డారు. దీంతో వీరి పేర్లను ఎమ్మెల్సీల ఖాళీల భర్తీకి పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్సీలుగా తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ మరికొంతమంది ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కీలకంగా ఉన్న సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు, పీతల సుజాత ఎమ్మెల్సీ రేసులోకి వచ్చారు. యువగళం పాదయాత్రలో క్రియాశీలకంగా పనిచేసిన మద్దిపట్ల సూర్యప్రకాశ్ సైతం ఈసారి అవకాశం దక్కుతుందనే ఆశతో ఉన్నారు. కలిశెట్టి అప్పలనాయుడు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మద్దిపట్ల సూర్యప్రకాశ్ పార్టీ కోసం కలిసి పని చేసిన జాబితాలో ఉన్నారు. వీళ్లే కాకుండా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, చంగల్ రాయుడు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, నాగుల్ మీరా, మోపిదేవి వెంకట రమణరావు, విష్ణువర్ధన్ రెడ్డి, మాంద్ర శివానందరెడ్డి, కలమట వెంకటరమణ ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంతా లిస్ట్ ఉంది. ఐతే హైకమాండ్ షార్ట్ లిస్ట్‌లో ఎవరి పేర్లు ఫైనల్ అవుతాయన్నది ఆసక్తికరంగా మారింది.. మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామంటూ ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వంగవీటి రాధాను పిలిపించి మాట్లాడడంతో ఆయనకు కూడా ఎమ్మెల్సీ బెర్త్ ఖరారు అయినట్లు గాసిప్ మొదలైంది. ఇదిలా ఉండగా.. మరికొందరు నేతలతోనూ అధినేత ఫేస్ టు ఫేస్ సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇన్నీ సమీకరణాలు మధ్య ఎవరెవరికి ఎమ్మెల్సీగా చాన్స్ వస్తుందో చూడాలి మరి.

# వాడీవేడిగా తెలంగాణ అసెంబ్లీ : మూడు కీలక బిల్లులకు ఆమోదం

**హైదరాబాద్, డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం వాడీవేడిగా సాగాయి. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. అయినప్పటికీ ఈ సమావేశంలోనే శాసనసభ మూడు ప్రభుత్వ బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, విశ్వవిద్యాలయాల చట్టసవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లును ముఖ్యమంత్రి తరపున దేవాదాయశాఖా మంత్రి కొండా సురేఖ శాసనసభలో ప్రవేశపెట్టారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉద్దేశాలు, లక్ష్యాలను మంత్రి తెలియజేశారు. ఈ దశలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. పరిశ్రమల కోసం భూసేకరణ, రైతుల అక్రమ అరెస్టులపై తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని చర్చకు చేపట్టాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. ప్లకార్డులతో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. మరోవైపు, ఇదే సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయనందుకు తాము ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు విషయమై బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్యే కాంగ్రెస్ సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్రీడా విశ్వవిద్యాలయం బిల్లుపై చర్చలో పాల్గొన్నారు. విపక్ష సభ్యుల ఆందోళనపై ఘాటుగా స్పందించారు అసెంబ్లీ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని, పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసును సభాపతి నిబంధనల మేరకు చేపడతారన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళన కొనసాగుతుండటంతో.. ఆ సమయంలోనే బిల్లులను ఆమోదానికి ప్రవేశపెట్టారు. మంత్రి కొండా సురేఖ ప్రవేశపెట్టిన క్రీడా విశ్వవిద్యాలయ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

**చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం..**తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లును సీఎం తరపున మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టారు. జీఎస్టీ చట్ట సవరణ బిల్లును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనలు జరుగుతుండటంతో రెండు బిల్లులపై ఎలాంటి చర్చ లేకుం డానే అసెంబ్లీ ఆమోదం తెలిపింది.పర్యాటక విధానంపై స్వల్ప చర్చ అనంతరం సభను గురువారం నాటికి స్పీకర్ వాయిదా వేశారు. గురువారం మరో నాలుగు కీలక బిల్లులు శాసనసభ ముందుకు రానున్నాయి. తెలంగాణ మున్సిపాలిటీ సవరణ బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లు తోపాటు మరో రెండు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

# ఏపీలో వాహనదారులకు షాక్.. ఇకపై ఆ వాహనాలు సీజ్?



**అమరావతి, డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** వాహనదారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏపీ హైకోర్టు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారి వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించింది. కర్ణాటకలో బైక్ మీద వెళ్లేవారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. బైక్ వెనక కూర్చున్నవారు కూడా హెల్మెట్ పెట్టుకోవాల్సిందే. దీనిని కఠినంగా అమలు చేస్తూ, అక్కడి ట్రాఫిక్ పోలీసులు అందరూ ఈ నియమం తప్పక పాటిస్తున్నారు. హెల్మెట్ ధరించని వారు ఛలాన్ కూడా ఎదురుకుంటున్నారు. ఇక్కడ కర్ణాటక లో, రూల్ ప్రకారం ఎంత సీరియస్‌గా అమలవుతుందో, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం దీనికి చాలా భిన్నంగా ఉంది. తెలుగు రాష్ట్రాలలో, ముఖ్యంగా ఏపీ లో, హెల్మెట్ పెట్టుకునేవారి సంఖ్యా చాలా తక్కువ. దాంతో, హెల్మెట్ పెట్టుకునేవారిని చుట్టుపక్కల వారు చూసి నవ్వుతున్నారు. "ఆ హెల్మెట్ పెట్టుకునే అవసరం ఉందా?" అనే దృష్టితో చూస్తున్నారు. ఆ దశలో, హెల్మెట్ పెట్టుకోవాలని అనుకు న్న వాళ్లు కూడా ఆ ఆలోచనను విడిచి వేయడం ప్రారంభించారు. ఈ పరిస్థితి చూసిన ఏపీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ పెట్టుకోకుండా బైక్ వాహనాలు నడిపిస్తున్నారని మండిపడింది. "హెల్మెట్ లేకుండా బైకులు ఎలా నడుపుతున్నారు?" అని ప్రశ్నిస్తూ, "రూల్స్ ఎందుకు పాటించటం లేదు?" అంటూ తీవ్రంగా నిలదీశింది. ఈ అంశంపై ఇటీవల హైకోర్టులో పిల్ దాఖలైంది. దానికి స్పందిస్తూ, కోర్టు, "బైక్ నడిపే వ్యక్తి మాత్రమే కాదు, వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలి" అని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎవరైనా హెల్మెట్ ధరించకుండా టూ-వీలర్ నడిపితే, వారికి ఫైన్ వేసేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు, ఆ ఫైన్ ను 90 రోజుల్లో చెల్లించకపోతే, వారి వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నిర్ణయంతో పాటు, హైకోర్టు ఇంకా ఒక కీలక ఆదేశం ఇచ్చింది. హెల్మెట్ ఫైన్, 90 రోజుల గడువు, వాహనం స్వాధీనం వంటి విషయాలను పేపర్లు, టీవీలు వంటి మీడియా ఛానెల్స్ లో యాడ్స్ రూపంలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించింది. అంతటితో కోర్టు ఈ విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

# ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం కోరుకుంటున్నారు: సీఎం చంద్రబాబు



**అమరావతి,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంగా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీడీపీ సభ్యత్వ నమోదుపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 76 లక్షల సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామని అన్నారు. అందరి భాగస్వామ్యంతోనే ఈ స్థాయిలో సభ్యత్వ నమోదు సాధ్యమైందని తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 76,89,103 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు.

## దస్తావేజు పోయినది

విజయవాడ రూరల్, గొల్లపూడి, సాయిపురం కాలనీ, ఎన్‌టిఆర్ మార్గ్, ఆలాస్ సాయిబృందావనం, ఫ్లాట్ నెం.501 కాపురస్తుడు ఆలా బాలయ్య యాదవ్ గారి కుమారుడు ఆలా జనార్ధన్ అను నేను విజయవాడ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రేషన్ కాబడిన 7518/1982రుగా ఒరిజినల్ విక్రయ దస్తావేజు కలిగిన ఫైల్‌ను తీసుకొని తుళ్లూరు సెక్రటేరియట్‌కు వెళుతుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజు జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతవములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9866866666

# అందుబాటులో లిఫ్ట్ సౌకర్యం..



**కాకినాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చారు.వంగా గీత బ్లాక్ లోని కేజువాలిటి, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో లిఫ్ట్ లను జిల్లా కలెక్టర్ సూచనలతో గురువారం జిజిహెచ్ పరిపాలనాధికారిణి డా.లావణ్య కుమారి ప్రారంభించారు.వీటితో మూడు లిఫ్టులు రోగులకు అందుబాటులో ఉంటాయని ఆమె అన్నారు. లిఫ్టులు అందుబాటులోకి రావడంతో రోగులు వారి బంధువులు సంతోషం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డా.బిఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

● కెవిపిఎస్,దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన



**కాకినాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేశారు.పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ,పలు సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత, ప్రజా సంఘాల నాయకులు, కేవీపీఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవని, ఈ వ్యాఖ్యలు అంబేద్కర్ ను అభిమానించే భారత దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న దళిత బహుజనులను కించపరచదమేనని అన్నారు.పార్లమెంటు సాక్షిగా బహిరంగంగా డా.బిఆర్.అంబేద్కర్ ని అవమానించడం అంటే పార్లమెంటుని, రాజ్యాంగాన్ని అవమానించడమే అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఎన్నికైన వ్యక్తి రాజ్యాంగ నిర్మాతని కించపరచడం అత్యంత దుర్మార్గమన్నారు.ఈ ఘటనను దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. సమాజంలో అంటరానితనం, కుల వివక్ష పోవాలని, సామాజిక అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప ఉత్తమ దేశ భక్తుడు, మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో నిజమైన అభివృద్ధిని కాంక్షించి జీవితాంతం కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అలాంటి వ్యక్తిపై నోరు పారేసుకోవడం అన్యాయమన్నారు. మనువాదులు,సంఘ పరివార్ శక్తులు తమ మనసులోని అంబేద్కర్ పై ద్వేషాన్ని, విషభావజాలాన్ని బయటపెట్టారని అన్నారు.అందులో భాగంగానే అధికారంలో ఉంటూనే రాజ్యాంగాన్ని, పార్లమెంటుని, చట్టాలను కించపరుస్తున్నార న్నారు.. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని దెబ్బతీస్తూ మను ధర్మాన్ని ముందుకు తెస్తూ ప్రజల భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను తక్షణం పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండు చేశారు.అమిత్ షా ను భర్తరఫ్ చేసేవరకు ఈ ఉద్యమం ఆగదని నాయకులు హెచ్చరించారు.కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు అయితాబత్తుల రమేశ్వరరావు,సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ భానుమతి,కె.వి పీఎస్ జిల్లా నాయకులు మోర్త రాజశేఖర్,యునైటెడ్ ఎస్సీ ఎస్టీ ఫోరమ్ నాయకులు తుమ్మల నూకరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత,ప్రజా సంఘాల నాయకులుకె ఎస్ శ్రీనివాస్, కింగ్, పిల్లి రామారావు,పెనుమాల సుధీర్, కాశీ బాలయ్య, తాడి బాబ్జి, జి.బేబీ రాణి, పలివెల వీరబాబు,తోకల ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు బి.సురేష్ కుమార్,కె.సింహాచలం, కటారి పద్మనాభం,కె. సత్యనందం,రాపాక రాజకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు లు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ మురళీ కృష్ణ





**కోటనందూరు,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఎఐసిసి,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీ కృష్ణ అన్నారు. కాకినాడ జిల్లాలో నిర్వహిస్తున్న ఈమెగా మెడికల్ క్యాంపులు గురువారం నాడు కోటనందూరులో అప్పలరాజు పేట గ్రామంలో గల రామాలయం సెంటర్ ఆవరణలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.అనంతరం ఏఐసీసీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు రిక్కీ గూటం మాట్లాడుతూ శుక్రవారం నాడు కాకినాడ ,పెద్దాపురంతో పాటు పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక మహిళలకు డాక్టర్ సుధా నంద ,డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా హాసిని డెంటల్ క్లినిక్,కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో దంత,కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయి రామ చెంద్ర , దృష్టి కంటి విభాగం వైద్య సిబ్బంది.మహాత్మా గాంధీ డాక్టర్లు,సిబ్బంది, కంటి వైద్య నిపుణులు మాధురి ,పీ శ్రీను బాబు,క్యాంపు ఔట్రీచ్ కో-ఆర్డినేటర్ స్వాతి శ్రీ ,జి. విలియం కేరి, డా.రామ్ మూర్తి, డాక్టర్. ఝాన్సీ,వీరేంద్ర ,భద్రి గ్రామా పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్లస్ టు హై స్కూల్స్ ను కాపాడు కోవడం మనందరి సమిష్టి బాధ్యత...

● నూతనముగా ప్రారంభించే జూనియర్ కళాశాల ల ను జిల్లాపరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చాలి... ● జిల్లా పరిషత్ కు ఉపాధ్యాయుల కు జూనియర్ లెక్చర్లు లు గా అవకాశం ఇవ్వాలి..

● డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను...




**విజయవాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో తగిన సంఖ్యలో అడ్మిషన్లు ఉన్న ప్లస్ టు హై స్కూల్స్ ను కాపాడుకోవడం ఉపాధ్యాయుల ఉపాధ్యాయ సంఘాల సమిష్టి బాధ్యత అని... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఇంటర్మీడియట్ వరకు విద్యా బోధన చేయడం గొప్ప అవకాశమని ప్రభుత్వం కూడా పునరాలోచించి ప్లస్ టు హై స్కూల్స్ ను జిల్లా పరిషత్ జూనియర్ కళాశాల లు గా మార్చి వాటిని కొనసాగించాలని అందులో జిల్లా పరిషత్ స్కూల్ అసిస్టెంట్స్ ను జే.యల్ మరియు పి జి.టీ, లుగా నియామకం చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ డి.శ్రీను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అర్హతలు కలిగిన స్కూల్ అసిస్టెంట్లు జె.ఎల్ గా పదోన్నతులు పొందదానికి తగిన సర్వీసు రూల్స్ సాధించడానికి 40 సంవత్సరాలు న్యాయ పోరాటం చేశామని ప్రయోజనం లేకపోవడం వల్ల ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా స్కూల్ అసిస్టెంట్ లు,పీజీటీ, పోస్టు లోనికి వెళ్లడానికి. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి ప్లస్ టు ఉన్నత పాఠశాలలు అవసరమని దీనిపై ప్రభుత్వం అన్ని ఉపాధ్యాయ సంఘాలతో పునరాలోచన చేయాలని కోరారు. అదే విధంగా ప్లస్ 2 హై స్కూల్స్ లో ల్యాబ్ లైబ్రరీ వంటి వసతి సౌకర్యాలు కల్పించాలని పూర్తిస్థాయి బోధ న సిబ్బంది.ని కేటాయించే విధంగా చర్యలు తీసుకొని తల్లిదండ్రులకు మన పాఠశాల పై నమ్మకం కలిగేలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అర్హతలు కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు ప్రయోజనం కలిగించే వ్యవస్థలను రద్దు చేయకుండా కాపాడుకోవడానికి డెమొక్రటిక్ పిఆర్టియు పక్షాన నిబద్ధతతో కృషి చేస్తామని డాక్టర్ డి శ్రీను అన్నారు.

# సమగ్రమైన గణాంకాలతో వివరాలివ్వాలి

● ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



**కాకినాడ, డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఎస్సీ ఉప కులాల వారీగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధికారులను కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటలో భాగంగా ఆయన గురువారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ హాలులో ఉమ్మడి జిల్లాలో భాగమైన నాలుగు జిలాలకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించి, ఆయా ఉప కులాల ప్రజల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞప్తులను స్వీకరించారు. అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఉమ్మడి జిల్లాకు సంబంధించి 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ ప్రజల గణాంకాలను ఏక సభ్య కమీషన్ చైర్మన్కు వివరించారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం జనాభా 52, 85, 824 మంది ఉండగా ఇందులో 9,57,302 మంది (18.11 శాతం) ఎస్సీ జనాభా ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఉమ్మడి జిల్లాలో అక్షరాస్యత 70.50 శాతం ఉండగా, ఎస్సి కులాల జనాభాలో అక్షరాస్యత 69.37 శాతంగా ఉందని, పురుషులలో 72.96 శాతం, మహిళలలో 65.79 శాతం అక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. ఎస్సీలలోని 59 ఉప కులాలకుగాను, జిల్లాలో 44 ఉపకులాల ప్రజలు ఉన్నారని, వీరిలో ప్రధానంగా 68.507 శాతం మాల, మాల అయ్యవారు వర్గం, 22.132 శాతం మాదిగ వర్గం, 4.873 శాతం ఆది ఆంధ్ర వర్గం, 1.556 శాతం రెల్లి వర్గం ప్రజలు ఉండగా మిగిలిన ఉప కులాలలో ఒకటి కంటె తక్కువ శాతం ఉన్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా అంతటా విస్తరించిన ఎస్సీ జనాభా, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని వారి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి అంశాలలో వారి స్థితిగతులను, ప్రభుత్వ పధకాల ద్వారా వారికి లభిస్తున్న తోడ్పాటు గురించి కలెక్టర్ కమీషన్కు వివరించారు. అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఉపకులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏకసభ్య కమీషన్ను ఏర్పాటు చేసిందని, 2011 జనాభా ఆధారంగా పూర్వ 13 జిల్లాల స్థాయిలో ఎస్సీలలోని 59 ఉపకులాల పరిస్థితులపై అధ్యయనాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖలలో పనిచేస్తున్న ఎస్సి ఉద్యోగల వివరాలను, కాడర్, ఉపకులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం తమకు సమర్పించాలని కోరారు. జడ్పి సిఈఓ, డిపిఓలు స్థానిక సంస్థలలో ఎస్సీల ప్రజాప్రతినిధ్యంపై ఉపకులాల వారీగా సమాచారం అందజేయాలని కోరారు. అలాగే విద్య, ఉపాధి రంగాలలో ఉపకులాల వారీ సమాచారాన్ని డిఈఓ, డిఆర్డిఏ, మున్సిపాలిటీ, ఆర్టిసి తదితర శాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ వివిధ ఎస్సి ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు.

# మామిడి రైతులకు సువర్ణ అవకాశం

● బీమా పథకం గడువు పొడిగింపు ● మామిడి బీమా ప్రీమియం ఎకరాకు రూ.2050 చెల్లించాలి ● ఉద్యాన అధికారిణి నీలిమ



**జి.కొండూరు,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** మామిడి పంటకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో అవకాశం కల్పించిన ప్రభుత్వం ప్రీమియం, గడువు, బీమా వర్తింపు అంశాలను ప్రకటించిందని స్థానిక ఉద్యాన అధికారిణి వి.నీలిమ గురువారం తెలిపారు.ఎన్టీఆర్ జిల్లాలో మామిడి పంటకు పునర్వ్యవస్థీకరిం చబడిన వాతావరణ ప్రంటల ఆధారిత పంటం భీమా పథకాన్ని (RWBCIS) అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బీమా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుందని అన్నారు. ప్రభుత్వాల సహకారంతో కాలానుగు ణంగా వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం వలన కలిగే ఆర్థిక నష్టాలనుంచి రైతులను ఆదుకో వడంకోసం రబీ 2024 -25 కు అమలు చేస్తుందని తెలిపారు.భీమా ప్రీమియం కింద మామిడి రైతులు ఎకరాకు రూ. 2050 లను ఈ నెల 31 వ తేదీ లోగా చెల్లించాలన్నారు.అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పకృతి వైపరీత్యాల వల్ల(పంట దెబ్బ తింటే) ఎకరాకు రూ.41,000 భీమా వర్తిస్తుందని ఆమె వెల్లడించారు.ఈ భీమా కాలపరిమితి 15 డిసెంబర్ 2024 నుంచి 31మే 2025 వరకు ఉంటుందని తెలియజేశారు.ఈ మధ్య కాలంలో అధిక వర్షం, గాలితో తేమ శాతం, వాతావరణ వ్యత్యాసం, అధిక గాలులు తదితర కారణాలతో నష్టం వాటిల్లితే ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టం అంచనా వేసి బీమా వర్తింపచేస్తా రని హెచ్ వొ నీలిమ తెలిపారు.ఈ నెల 31వ తేదీ లోపు బీమా ప్రీమియం రైతు లు చెల్లించాలన్నారు.ఐదేళ్ల పైబడిన మామిడి తోటలకు మాత్రమే ఈ బీమా వర్తిస్తుందన్నారు.భీమా పొందగోరు రైతులు వారికి దగ్గరలోని CSC (కామన్ సర్వీస్ సెంటర్) (మీ సేవ )/ బ్యాలకుల ను సంప్రదించవచ్చని లేదంటే రైతులు నేరుగా PMFBY PORTAL (www.pmfby.gov.in%) నందు మొబైల్ ద్వారా కూడా భీమా పొందవచ్చని తెలియజేశారు.దీనికై కావలసిన పత్రాలు అనగా బ్యాంకు అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, భూమి పాస్ బుక్ జిరాక్స్ మరియు పంట వేసినట్టుస్థానిక (VAA/ VHA/ VSA) తో ధృవీకరణ పత్రము అందజేయాలని తెలిపారు.మరిన్ని వివరాలు కొరకు ఇబ్రహీంపట్నం మండల ఉద్యాన అధికారిణి వి.నీలిమ( 7995086 880) ను సంప్రదించవచ్చన్నారు.

# సతి ఆత్మహత్య కేసులో పతికి జైలు, జరిమానా..

**చిలకలూరిపేట,డిసెంబర్ 19 (వార్తప్రభ) :** పతి వేధింపులు తాళలేక సతి ఆత్మహత్య కేసులో పట్టణానికి చెందిన దేశావత్ రమణా నాయక్ పై కోర్టు విచారణలో నేరం రుజువు అయింది. దీంతో నిందితుడుకి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె. నరేందర్ రెడ్డి తీర్పు చెప్పారు.

# జనసేన కాకినాడ జిల్లాలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వండి

**కాకినాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద బీసీ ఓట్ షేర్ గల జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా. అటువంటి నేపథ్యం గల ఈ జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలు వేదికలుగా పలువురు బీసీ నేతలు జాతీయ, రాష్ట్ర నేతలుగా ఎదిగారు. సర్దార్ గౌతు లచ్చన్న గారి నాయకత్వ స్ఫూర్తితో పలు బీసీ ఉద్యమాలకు సమరశంఖం పూరించిన చరిత్ర కూడా తూర్పుగోదావరి జిల్లాకు ఉంది. ఇంతటి ఘనమైన చరిత్ర ఆనవాళ్లు ఉన్న తూర్పుగోదావరి జిల్లా నుండి, ప్రస్తుత ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న మన జనసేన పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న... మంచి ప్రభుత్వ ఉన్నతమైన పదవిలో ఉన్న.. లేక పార్టీలో కూడా మంచి హెూదాతో కూడిన ఒక్క బీసీ నేత లేకపోవడం బీసీలకు అత్యంత దురదృష్టకరం. గడచిన 2019 అసెంబ్లీ ఎన్నికల గణాంకాలు పరిశీలిస్తే ఉమ్మడి 15 జనరల్ నియోజకవర్గాల నుండి కేవలం ముమ్మిడివరం స్థానం నుండి మాత్రమే బీసీలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. ఇటీవల కాలంలో మన పార్టీ ద్వారా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల జాబితాను ప్రకటించిన పిమ్మట.. సామాజిక సమీకరణాలు బేరీజు వేసుకుంటున్న బీసీ నేతలు వివిధ సందర్భాలలో పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పార్టీ నుండి కీలక పదవుల్లో ఉన్న ఒక్క బీసీ నేత కూడా లేని పరిస్థితి. దీని పర్యవసారం పార్టీపై సామాజిక మాధ్యమాల్లో పలు విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా బీసీ జనాభా ఎక్కువగా ఉన్న కాకినాడ జిల్లాలో సామాజిక సమీకరణాలు పరిశీలిస్తే కాకినాడ జిల్లాకు తలమానికంగా ఉన్న ఎంపీ స్థానం, పార్టీ జిల్లా అధ్యక్షుడు గాని, అలాగే జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లుగా ప్రధానంగా ఒకే సామాజిక వర్గం వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 15 జనరల్ నియోజకవర్గాల్లో కనీసం ఒక్క స్థానానికి బాధ్యులుగా బీసీ వర్గాల నుండి లేరు. ఈ అంశాలు పరిశీలించి జిల్లాలో ఉన్న సమగ్ర బీసీ కులాల నాయకత్వం నుండి ఈ డిమాండ్ లు కోరుతున్నాం

**బీసీలకు పార్టీ తరపున అవకాశాలు ఇవ్వాలి..** ప్రభుత్వ కీలక పదవుల్లో జిల్లా నుండి ఎలాగూ బీసీలకు ప్రాతినిధ్యం ప్రస్తుతం లేదు.. కావున రాబోవు నామినేటెడ్ పదవుల్లో అయినా బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పించాలి. బీసీ జనాభా ఎక్కువగా ఉన్న కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్ష పదవి బీసీ లకు ఇవ్వాలి. అలాగే జిల్లాలో కనీసం 5 నియోజకవర్గాలకు బీసీ నేతలను ఇన్ - చార్జులుగా నియమించాలి.

# అన్నదానం కు రూ. 10,116/ విరాళం



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారిఆలయం లో జరుగు నిత్య అన్నదానం పథకానికి తెలంగాణ రాష్ట్ర బేగంపేట హైదరాబాద్ కు చెందిన ఎన్ఫోరసెమెంట్ ఆఫీసర్ అంజన దేవి,తాతినేని భూలోకేశ్వరి, తెలంగాణ ఫుడ్ శంకర్ కృష్ణ బాబు ఎకౌంటు మేనేజర్ తేజస్వి,యు ఎస్ ఏ నితిన్ లోకేష్, త్రి సంజన్ రోహిత్ మరియు కుటుంబ సభ్యులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి అన్నదానమునకు రూ.10,116 లను ధర్మకర్తల మండలి సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు. ఆలయ ఏ.ఈ వో.తిరుమలలేశ్వరరావు కి అందజేశారు.వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.

# చల్లపల్లి కార్యదర్శి పేర్ని కుటుంబానికి వెంకట్రామ్ పరామర్శ



**చల్లపల్లి/అవనిగడ్డ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పీవీ మాధవేంద్రరావు సహా కుటుంబ సభ్యులను మండలి వెంకట్రామ్ పరామర్శించారు. మాధవేంద్రరావు మాతృమూర్తి పేర్ని భోగేశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా, గురువారం చల్లపల్లి పడమర వైపు వారి స్వగృహంలో భోగేశ్వరమ్మ కుమారులు ప్రభుత్వ ఉపాధ్యాయుడు పేర్ని సత్యనారాయణ, పంచాయతీ ఈఓ మాధవేంద్రరావు, ఆర్ఎంపీ వైద్యులు పేర్ని మధులను పరామర్శించారు. భోగేశ్వరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొందలపాటి వీరబాబు, రావి రాజేశ్వరరావు ఉన్నారు.

# రెవెన్యూ సదస్సులో బహుజన దళిత ఐక్యవేదిక అధ్యక్షులు




**విస్సన్నపేట,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సచివాలయం వన్ పరిధిలో జరిగిన రెవెన్యూ సదస్సులో బహుజన దళిత ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రభుత్వ పరంగా గ్రామ గ్రామాన సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయన్నారు. రైతుల సమస్యలపై గ్రామాలలోనే రెవెన్యూ శాఖ ప్రజల వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించటం కొత్త వరవడి స్వీకారం చుట్టినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి భాస్కర్, ఆర్ ఐ సుజాత ,వీఆర్వో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోండి -ఆర్డీవో చైతన్య

● జంగాలపల్లి గ్రామ రెవిన్యూ సదస్సు లో 26 అర్జీలు స్వీకరణ



**మైలవరం,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజయ-వాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కావూరి చైతన్య పేర్కొన్నారు. మైలవరం మండలంలోని జంగాలపల్లి గ్రామంలో గురువారం మండల తహశీల్దారు గద్దం బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు జరిగింది.ఈ సదస్సు కు ఆర్ డి వొ చైతన్య విచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలు పరిష్క రించుకోవడానికి ఇదొక చక్కని వేదిక అన్నారు. రైతులు వారి సమస్యలపై 26 అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు గ్రామ పెద్దలు, రైతులు సదరు పాల్గొన్నారు.

# ఈ నెల 23న నగరంలో సెమి క్రిస్మస్ వేడుకలు

● ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



**విజయవాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం తరపున నగరంలో ఈ నెల 23వ తేదిన సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిదు ముఖ్య అతిధిగా హాజరు కానున్నారని చర్చ్ ఫాదర్లు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సెమి క్రిస్మస్ వేడుకలకు వేదికైన నగరంలోని "ఎ ం" కన్వెన్షన్ ను గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ కమీషనర్, సిహెచ్. శ్రీధర్, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి రాజశేఖర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని "ఎం" కన్వెన్షన్ లో ఈ నెల 23వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సెమి క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాతో పాటు రాష్ట్రము లోని అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ఆర్ సీ యం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, ఇండిపెండెంట్ చర్చిఫాదర్స్, క్రైస్తవ విశ్వాసులతో వైభవంగా నిర్వహించనున్న సెమి క్రిస్మస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొని సామూహిక క్యాండిల్ లైట్ సర్వీస్ ను నిర్వహించి క్రిస్టమస్ కేక్ ను కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారన్నారు. సాధ్యమైనంతమేరకు చర్చి ఫాదర్లు, మత పెద్దలు డ్రెస్ కోడ్ ను పాటించి వేడుకలకు హాజరయ్యేలా చూడాలన్నారు. వేడుకల ప్రాంగణంలో క్రిస్మస్ ట్రీస్లు, స్టార్స్ తో అందంగా ఆకర్షనీయంగా అలంకరించాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు సెమి క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొనే రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులకు ప్రోటోకాల్ ప్రకారం సిట్టింగ్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రితో పాటు హైటీ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఆహ్వాన పత్రాలతో పాటు పాసులను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ మాత పెద్దలు స్వామిదాస్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, సమన్వయ కర్త ఇక్బల్ సాహెబ్, స్థానిక ఎంఆర్ఓ

# పిడిఎస్ బియ్యం విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముగ్గురిపై పి.డి యాక్ట్ ● పరిశీలనలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ ● సివిల్ సప్లైస్ మండల స్థాయి గోడౌన్ ల వద్ద వెయింగ్ మిషన్ లు ● సప్లయ్ చైన్ పై నిఘా ● సంక్రాంతి తరువాత అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ● శాసనసభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ : డిసెంబర్ 19 (వార్తా ప్రభ):** బి.డి.ఎస్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించాలని చూస్తే చర్యలు కఠినాత్మకంగా ఉంటాయని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.ఇప్పటి వరకు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు వినియోగించుకోక పోవడంతో పక్క దారి పడుతున్న మాట వాస్తవమే నన్నారు. ఆ బియ్యం బ్లాక్ మార్కెటింగ్ ద్వారా పాలిషింగ్ చేసి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ తరహా నేరాలకు పాల్పడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ముగ్గురు మీద పి.డి.యాక్ట్ కింద కేసులు నమోదు అయ్యాయన్నారు.బి.డి.ఎస్ బియ్యం దారి మళ్లినా,ట్రాన్స్పోర్ట్ చేసినా ,రీ సైక్లింగ్ కు పాల్పడ్డా ప్రభుత్వం ఉపేక్షించబోదని ఆయన స్పష్టం చేశారువీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారుగురువారం రోజున రాష్ట్ర శాసనసభలో కునమనేని సాంబశివరావు తదితరులు అడిగిన పలు ప్రశ్నలకు స్పందిస్తూ చౌక ధరల దుకాణాల ద్వారా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ అంశంపై రాష్ట్ర క్యాబినెట్ ముందు పెట్టి చర్చిస్తామన్నారు.సివిల్ సప్లైస్ మండల స్థాయి గోడౌన్ ల వద్ద ఇకపై వెయింగ్ మిషన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు 50 కిలోల బియ్యం బస్తాలో తక్కువగా వస్తున్నాయన్న అంశంపై ఆయన మాట్లాడుతూ మొత్తం సప్లైస్ చైన్ మీద నిఘా పెట్టబోతున్నామన్నారు.అయితే గన్నీ బ్యాగ్ ల వెయిట్ ను మినహాయించుకుని బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.సంక్రాంతి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ఆయన సభకు తెలిపారుఅవసరం ఉన్న ప్రాంతాల్లో కొత్తగా చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేస్తామన్నారుతెల్ల రేషన్ కార్డు దారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రన్స్ఫర్ చేసే ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం పరిదిలోనిదన్నారు.మండల సివిల్ సప్లైస్ గోడౌన్ ల నుండి చౌక ధరల దుకాణాలకు అయ్యో ట్రాన్స్ పోర్ట్ వ్యయం డీలర్లకు ఇచ్చే అంశాన్ని పరిశీలనలోకి తీసుకుంటామన్నారు.

# 'తెలియదు, గుర్తులేదు, అవగాహన లేదు'

**– కాళేశ్వరం కమిషన్ విచారణలో స్మితా సభర్వాల్**



**హైదరాబాద్, డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** గత బీఆర్ఎస్? ప్రభుత్వంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారులు – మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులపై ఘోష్ పలు ప్రశ్నలుకాళేశ్వరం ప్రాజెక్టుపై అవకతవకలు జరిగాయనే విచారణలో భాగంగా ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట ఈరోజు (డిసెంబరు 19)న హాజరయ్యారు. దీనిపై స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ సీఎంఓ కార్యలయంలో పదేళ్ల పాటు కార్యదర్శిగా పనిచేస్తూ, ఏడు శాఖలను పర్యవేక్షించినట్లు కమిషన్‌కు వివరించారు. సాంకేతిక అంశాల జోలికి వెళ్లలేదని ఆయా శాఖలను సమన్వయం మాత్రం చేశానని జస్టిస్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ పర్మిషన్? లేకుండానే జీవోలు వచ్చాయా? అని ప్రశ్నలు సంధించగా, ఆ విషయం తనకు తెలియదని స్మిత సమాధానమిచ్చారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులు, మంత్రి మండలి సమావేశాల్లో మీ పాత్ర ఏంటి? అని ప్రశ్నించగా ఫైళ్లను పరిశీలించడం వరకే తన విధి అని ఆమె కమిషన్‌కు తెలిపారు. వివిధ శాఖలు, సీఎస్ నుంచి వచ్చే ఫైళ్లను ముఖ్యమంత్రికి క్లుప్తంగా వివరించడం తన బాధ్యత అని ఆమె వివరించారు. జస్టిస్ పీసీ ఘోష్ అడిగిన చాలా ప్రశ్నలకు స్మితా సభర్వాల్ తెలియదు, గుర్తులేదు, అవగాహన లేదు అనే సమాధానం ఇవ్వడం గమనార్హం.కమిషన్ ముందు హాజరైన మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ : స్మితా సభర్వాల్ అనంతరం మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను కాళేశ్వరం కమిషన్ విచారణ చేసింది. ముఖ్యంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లకు సంబంధించిన అనుమతుల గురించి ఆయన్ను పలు ప్రశ్నలు అడిగారు. బ్యారేజ్ నిర్మాణంలో అంతా సరిగ్గానే జరిగిందా? అని సోమేశ్‌ను కమిషన్ ప్రశ్నించగా, నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ, కార్యదర్శి వాటిని పర్యవేక్షించారని సోమేశ్ కుమార్ సమాధానమిచ్చారు. ప్రాజెక్టు నిర్మాణం గురించి వార్తా పత్రికల్లో చదివేవాడినని పేర్కొన్నారు. తాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించక ముందే బ్యారేజ్‌ల నిర్మాణం కంప్లీట్ అయ్యిందని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. వాటి అనుమతులు, క్యాబినెట్ నిర్ణయించిన తీర్మానాల గురించి తనకు తెలియదని కమిషన్?కు వివరించారు. బ్యారేజీలకు సంబంధించి ఏమైనా సమస్యలు మీ దృష్టికి వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా, చాలా ఏళ్లు గడిచింది అని గుర్తుకు లేదని సోమేష్ కుమార్ సమాధానమివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.రాష్ట్రంపై ఆర్థిక భారం అనిపించలేదా? : బ్యారేజీల వల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడిందని మీకు అనిపించలేదా? అని ఘోష్? కమిషన్ ప్రశ్నించగా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఆ విషయాలను చూసుకుంటారని సోమేశ్ సమాధానమిచ్చారు. శాఖల అధిపతులే చూసుకున్నారంటే, సీఎస్‌గా మీ బాధ్యత ఏంటి? అని కమిషన్ మళ్లీ ప్రశ్న వేసింది. ఫైల్స్ పరిశీలించి లోటుపాట్లు ఉంటే సూచనలిస్తానన్న సోమేశ్‌కుమార్ జస్టిస్? పీసీ ఘోష్?కు వివరించారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో క్లియరెన్స్ అయిన దస్త్రాల పైన మాత్రమే సంతకం చేసినట్లు సోమేశ్‌కుమార్ తెలిపారు. ఇతర శాఖల గురించి సోమేశ్? కుమార్? చెప్పే ప్రయత్నం చేయగా, కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల గురించి మాత్రమే చెప్పాలని జస్టిస్ పీసీ ఘోష్ ఆయనకు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీగా అవతవకలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్? పీసీ ఘోష్? నేతృత్వంలో కమిషన్?ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్? ప్రాజెక్టు నిర్మాణంలో పాత్రలు వహించిన ప్రభుత్వ అధికారులను విచారణకు పిలుస్తూ, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబడుతుంది. విచారణ పూర్తి కాగానే ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. అనంతరం ప్రభుత్వం బాధ్యులపైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# రానున్న రోజులలో మరింత అభివృద్ధికి కృషి చేయడమే నా ధ్యేయం -కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో భూగర్భ డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య మరియు డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యపై గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జలమండలి అధికారులు మరియు స్థానిక నేతలు తొ కలిసి పర్యటించారు.ఈ మేరకు.భూగర్భ డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య మరియు డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ ఆదేశించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్తెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేయడం నా ధ్యేయం" అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,సీనియర్ నాయకులు, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పట్ల అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి-కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (వార్తాప్రభ):** పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నిరసనగా చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు కవి రాజ్ ఆధ్వర్యంలో



నిర్వహించిన కార్యక్రమంలో ఎంబీసి చైర్మన్ జేరిపాటి జైపాల్ తో కలిసి పాల్గొని అమిత్ షా దిష్టిబొమ్మను తగులబెట్టి అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శేరిలింగపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులర్పించారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి సమానత్వం,రాజ్యాంగ గౌరవమే మా కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం" అని భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కరే మాకు ప్రజలందరికీ దేవుడు అని,అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో



భాగంగా బీజేపీ వ్యాఖ్యలు ఉన్నాయని,మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని అన్నారు,రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందని,మన రాజ్యాంగం మీద,మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందని,మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని,బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్ లక్షల,కోట్లు సార్లు అయినా డా.అంబేద్కర్ పేరు తలుస్తునే ఉంటుందని,నిత్యం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తప్పుపడుతున్న మీరు, ఇప్పుడు అంబేద్కర్‌ను కూడా తూలనాడుతున్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇప్పటికే బీజేపీపై పోరాడుతున్న కాంగ్రెస్,ఇప్పుడు అంబేద్కర్‌కు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా కూడా నిరసనలు తెలుపుతుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్,మన్నేపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు ఆలీ,కట్ల శేఖర్ రెడ్డి,కటికె రాజు,సూరి రాథోడ్,సుధాకర్,కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,జెరిపేటి రాజేష్,రాము గౌడ్,యాదయ్య,అక్బర్,హనీఫ్,పద్మ రావు,సద్దిక,శివ కుమార్,నర్సింగ్ రావు మహిళలు పార్వతి,శాంత తదితరులు పాల్గొన్నారు..

# విమానాశ్రయంలో తెలంగాణ పర్యాటక సమాచార కేంద్రం

● ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేందుకు తెలంగాణ



పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ఆవిష్కరణలు శ్రీకారం చుడుతుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ తెలంగాణ పర్యాటక సమాచార కేంద్రాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పర్యాటక శాఖ చేపడుతున్న సంస్కరణలో భాగంగా పర్యాటకులకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన వారసత్వ ప్రదేశాలు, సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యం, అబ్బురపరిచే ప్రకృతి దృశ్యాలను సందర్శించేందుకు వచ్చే దేశీయ, విదేశీయ సందర్శకుల కోసం రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలు, హరిత హోటల్స్, టూర్ ప్యాకేజీలు, రిజర్వేషన్, వెళ్లే మార్గాలు (రూట్ మ్యాప్) వంటి సమాచారాన్ని అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమాచార కేంద్రంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు సందర్శకులకు సేవలు అందుబాటులో ఉంటాయి.ఇప్పటికే పర్యాటక సంస్థ బషీర్‌బాగ్, బేగంపేట టూరిజం ప్లాజా, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ యాత్రినివాస్, శిల్పారామంతో పాటు ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో సమాచార, రిజర్వేషన్ కేంద్రాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, జీఎంఆర్ సీఈవో ప్రదీప్ ఫణిక్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి

● బారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (వార్తాప్రభ):** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కేటీఆర్ పై అక్రమంగా కేసులను బనాయిస్తున్నారన్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేసుతో హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ దాన్నీ జీర్ణించుకోలేక లేనిపోనివి సృష్టించి బద్నాం చేసే కుట్రలకు పాల్పడుతుందన్నారు. అసెంబ్లీ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారని, కానీ కాంగ్రెస్ బయపడి చర్చ పెట్టకుండా పారిపోయిందన్నారు. అసెంబ్లీలో చర్చ పెడితే ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయన్నారు.ఎక్కడ నిజాలు ప్రజలకు తెలిసిపోయి కాంగ్రెస్ కుట్రలు బయటపడతాయని,అందుకే చర్చ పెట్టకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ పై అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని,ఇది ముమ్మాటికి కుట్రపూరితమేనని విమర్శించారు.ఓఆర్ఆర్ పై సిట్ విచారణ అంటూ సీఎం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఔటర్ టెండర్ ల విషయంలో అవకతవకలు జరగలేదని,చట్ట ప్రకారంగా గత ప్రభుత్వం ముందుకు వెళ్లినట్లుగా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.కాంగ్రెస్ నిరంకుశ పాలనపై పోరాడేందుకు భారాస శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.రానుంది భారాస సర్కార్ అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గం ఎన్నిక...

అధ్యక్షులు గా బ్రహ్మాండభేరి గోపరాజు ఎన్నిక



**హైదరాబాద్, డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** ది జర్నలిస్ట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కు జరిగిన ఎన్నికల్లో నాన్ అలాటీ ప్యానెల్ ఘన విజయం సాధించింది. మొత్తం 9 డైరెక్టర్స్ పోస్టులకు గాను నాన్ అలాటీ ప్యానెల్ నుంచి 8 మంది పోటీ చేయగా 6 గురు అభ్యర్థులు డైరెక్టర్ లు విజయం సాధించారు. ఈ రోజు జరిగిన కమిటీ సమావేశంలో అధ్యక్షులు గా బ్రహ్మాండభేరి గోపరాజు ని ఎన్నుకున్నారు. కార్యదర్శి గా ఎం.రవీంద్రబాబుకోశాధికారిగా భీమగాని మహేశ్వర్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మీ నారాయణ, సహయ కార్యదర్శిగా సి.హెచ్.భాగ్యలక్ష్మి ని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. నేడు జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సొసైటీ నూతన అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు మాట్లాడుతూ%"%నాన్ అలాటీ సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడమే తమ మొదటి లక్ష్యమని పేర్కొన్నారు. సొసైటీ లోని అలాటీ సభ్యులను కూడా కలుపుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. సొసైటీ పరిధిలోని కాలనీల అభివృద్ధికీ, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికైన సభ్యులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేందర్ రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు డి.కమలాచార్య, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు డిసెంబర్ 19(వార్తా ప్రభ)** మండలం లోని చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారపు మహేందర్ తల్లి బక్కమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం, దశదిన కర్మ కార్యక్రమానికి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా తన సహాయసాహసకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోతొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు నాగి రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# మహిళలను ఆకట్టుకున్న చేనేత హస్తకళ ఉత్పత్తులు





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ఉత్పత్తులు మహిళలను ఆకట్టుకుంటున్నవి.గురువారం ఫిలడెల్ఫియా,యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా నుండి విచ్చేసిన కూచిపూడి నర్తకి కుమారి స్నేహ ఇంద్రకంటి తన నృత్య ప్రదర్శనలో గజవదాన బేడువే,రుక్మిణి ప్రవేశ దరువు,రుక్మిణి ప్రవేశ దరువు,రాధికా కృష్ణ అష్టపది,నీల మేఘ శరీర తరంగం అంశాలను ప్రదర్శించారు.కేరళ నుండి విచ్చేసిన హేతి గ్రూప్ కళాకారులూ శివగంగ, మనీషా,గోపిక,శ్రీలక్ష్మి,మేఘ మొదలైన వారు అష్ట అయ్యప్ప అవతరం,శబరీ గిరి నాదం,ఆనంద భైరవి,మధువాడి తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# ఎడిటోరియల్

## పవన్ బాబు బాండింగ్ లో లాజిక్ అదే ?

చంద్రబాబు రాజకీయంగా ఢక్కామొక్కీలు తిన్న నాయకుడు. ఆయన రాజకీయ వ్యూహాలకు దేశంలోనే సరితూగే నేతలు బహు తక్కువగా ఉంటారు. బాబు స్కెచ్ గీసారు అంటే అది పారాల్సిందే. అయితే ఎంతటి నాయకులకు అయినా పరాజయాలు వెక్కిరిస్తూంటాయి. అలా బాబు కూడా గతంలో రెండు సార్లు వరసగా ఓడారు. ఇక 2019లో ఆయన ఘోర పరాజయం పాలు అయ్యారు. జస్ట్ 23 సీట్లు మాత్రమే దక్కాయి. ఆ పరాభవ భారానికి ఆయన గిర్రున అయిదేళ్ళు తిరగకుండానే వడ్డీతో సహా చెల్లించేశారు. తనకు దక్కిన సీట్ల కంటే కూడా సగానికి ఒకటి తక్కువ చేసి మరీ వైసీపీని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడే కూర్చోబెట్టారు. ఇక వైసీపీ తలెత్తుకోలేని విధంగా ఈ ఓటమి ఉంది. %గాశ్రీంశీ =ఝుం% - ఎంపీ ఇంటి కరెంట్ బిల్లు సున్నా... పోలీసులతో విద్యుత్ శాఖ అటాక్! దానికి కారణం 2019లో చేసిన తప్పులు 2024లో చంద్రబాబు చేయలేదు. బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. అలాగే పవన్ ని అక్కున చేర్చుకున్నారు. అందుకే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మళ్లీ ఇదే తరహా విజయం దక్కాలీ అంటే ఈ రెండు పార్టీలు తనతోనే ఉండాలన్నది బాబు ఆలోచన. అందుకే ఆయన ఇవే పొత్తులు సుదీర్ఘ కాలం కొనసాగుతాయని ప్రకటిస్తున్నారు. అంతే కాదు ఆయన పవన్ కళ్యాణ్ కి ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నారు. ఈ పొత్తులు జనం కోసమే అని అంటున్నారు. కానీ వాటి వెనక రాజకీయం చూస్తే కనుక వైసీపీ కోసమే అని అర్థం అవుతుంది అంటున్నారు. వైసీపీని దెబ్బ తీయాలీ అంటే ఇవే పొత్తులతో మళ్ళీ మళ్లీ రావాల్సిందే అన్నది బాబు మార్క్ స్ట్రాటజీ గా చెబుతున్నారు. ఇక పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే ఆయన రీసెంట్ గా విడిపోతే పడిపోతాం కలిసుంటే నిలిచుంటాం అంటూ ఒక ట్వీట్ చేశారు. దానికి ఎన్నో అర్థాలు ఎవరు అనుకున్నా రాజకీయంగా చూస్తే అది పొత్తుల విషయంలో అని కూడా అంటున్నారు. ఈ ట్వీట్ చేసిన పవన్ కి కలసి ఉంటే జరిగే మేలు ఏంటో తెలియనిది కాదు అనే అంటున్నారు. అందుకే ఆయన చంద్రబాబుని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. బాబు విజనరీ అంటున్నారు. ఆయన రాళ్ళలో మహా నగరాలు నిర్మిచిన మహా నేత అని కీర్తిస్తున్నారు. బాబు మరింత కాలం ఏపీకి సేవ చేయాలని కూడా కోరుకుంటున్నారు. ఈ పొత్తులు చిరకాలం కొనసాగాలని అది ఏపీ అభివృద్ధి కోసమే అని పవన్ కూడా గట్టిగా అంటున్నారు. దాని పరమార్థం అందరికీ తెలిసిందే ఏపీలో వైసీపీని ధీటుగా ఎదుర్కోవాలీ అంటే కచ్చితంగా ఈ పొత్తులు ఉండాలని పవన్ కూడా భావిస్తున్నారు అని అంటున్నారు. ఇక జనసేన ఏపీ పాలిటిక్స్ లో పూర్తిగా ఎమర్జ్ కావాలీ అంటే వైసీపీ అన్నది పొలిటికల్ స్క్రీన్ మీద ఎలిమినేట్ కావాలని అంటున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు అయినా 40 శాతం ఓటు షేర్ దక్కింది. 175 నియోజకవర్గాల్లో పార్టీ ఉంది. క్యాడర్ ఉంది. అందువల్ల జనసేన మైనస్ టీడీపీ అయితే కచ్చితంగా అది జగన్ కి భారీ పొలిటికల్ అడ్వాంటేజ్ అవుతుంది అన్నది కూడా పవన్ ఆలోచనగా ఉంది అని అంటున్నారు. అది 2019లో రుజువు అయింది కూడా. అందుకే అటువంటి పొరపాటు చేయకుండా బీజేపీని కూడా కలుపుకుని పటిష్టమైన కూటమిగా 2029లోనూ పోటీ చేయాలన్నది పవన్ ఆలోచనగా ఉంది అని అంటున్నారు. ఇప్పట్లో జనసేన సింగిల్ గా పోటీ చేసినా అధికారంలోకి రాలేదు అని అంటున్నారు. అదే వైసీపీని దెబ్బ తీస్తే ఆ పొలిటికల్ స్లాట్ లోకి జనసేన వెళ్తుందని అపుడు టీడీపీ వర్సెస్ జనసేనగా రాజకీయం మారినా తమకు కలసి వస్తుందని ఆలోచనతోనే ఆయన ఇలా అంటున్నారు అని చెబుతున్నారు. మొత్తానికి రాజకీయంగా సీనియర్ నేత అయిన బాబు నవ తరం ప్రతినిధి అయిన పవన్ కి ఎక్కడ బాండింగ్ కుదిరింది అంటే ఈ విషయంలోనే అని అంటున్నారు.

## నేడు నగరాల సీతామహాలక్ష్మీ అమ్మవారి చీరలు బహిరంగ వేలం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్ లోని శ్రీ నగరాల సీతరామ స్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానములో భక్తులచే సమర్పించిన చీరలుజాకెట్ ముక్కలు నేడు (శుక్రవారం) నుండి శనివారం వరకు రెండు రోజులు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం10గంల నుండి సాయత్రం5-30 వరకు దేవదాయ ధర్మదాయశాఖ ఇన్స్పెక్టర్ సమక్షమున చీరలు బహిరంగ వేలంపాట జరుగుతుంది. కావున భక్తులు బహిరంగ వేలం పాటలోని పాటను పాడుకొని చీరలు కొనుక్కోవాల్సిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమం అందరుపాల్గొనవలసిందిగా కోరుతున్నామని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి: కదిరప్ప

**కదిరి: డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేసి అంబేద్కర్ కి క్షమాపణ చెబితే గాని భారతదేశ ప్రజలు క్షమించరని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బి. కదిరప్ప పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలోని కార్యాలయంలో అయన మాట్లాడుతూ బిజెపి పార్టీ వారు వెంటనే అమిత్ షాను రాజీనామా చేయించాలని లేకపోతే భారతదేశమంతా నిరసన కార్యక్రమాలు చేస్తారని తెలిపారు.

## అనురాగ దేవత అమ్మ



అమ్మ జోలపాటలో
ఆమె చెప్పు మాటలో
తేనియలే జాలువారు
ప్రేమలొలుకు నోటిలో
మాతృమూర్తి మనసులో
ప్రేమ నదులు ప్రవహించు
ఆమె చల్లని చేతిలో
దీవెనలే ఉదయించు
అమ్మ అనే పిలుపులో
అనురాగము కురిసేను
ఆమె శుద్ధ తలపులో
పరిమళాలు విరిసేను
అమ్మ ఉన్న ఇంటిలో
వెలుగులే నాట్యమాడు
ఆమె ఉన్న లోకంలో
నాకమే ఉండు చూడు
దివ్వెలా త్యాగమూర్తి
పువ్వులా పంచు స్ఫూర్తి
దివి నుంచి భువికొచ్చిన
అనురాగ దేవత అమ్మ

**గద్వాల సోమన్న**
ఎమ్మిగనూరు,9966414580

## 21వ తేదీన (రేపు) విజయవాడలో ద్రవిడ సూరీడు పుస్తకావిష్కరణ

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన "ద్రవిడ సూరీడు" (కరుణానిధి రాజకీయ జీవిత చరిత్ర)పుస్తకావిష్కరణ సభ డిసెంబర్ 21వ తేదీన (రేపు) భవానిపురం పున్నమి హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం రవీంద్రనాథ్ బాబు సభకు అధ్యక్షత వహిస్తారు. పుస్తకాన్ని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తెలంగాణ బీసీ మేధావుల వేదిక చైర్మన్ టి చిరంజీవులు ఆవిష్కరించనున్నారు. తొలి కాపీని తెలంగాణ శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న(సిహెచ్,నవీన్)స్వీకరిస్తారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఏసీబీ డిజిపి డాక్టర్ జె. పూర్ణచందర్రావు, రైతు సాధికారిక సంస్థ సీఈవో బి రామారావు, రిటైర్డ్ డిఐజి బివి రమణ కుమార్, రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు సిహెచ్ వివి సత్యనారాయణ పుస్తక సమీక్ష చేస్తారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యావేత్త ఎన్ వి రావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, రిటైర్డ్ ఆడిట్ అధికారి ఎం కనకారావు, సూర్య పత్రిక కార్టూన్ లిస్ట్ నారు తదితరులు పాల్గొంటారని పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరావతి జపం తప్ప ప్రజా సమస్యలు పట్టవా..?

- విజయవాడ నగర అభివృద్ధి పనులు అటకెక్కాయా
- రాష్ట్రంలో 175 నియోజకవర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను బహిర్గతం చేయరా
- వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమరావతి జపం తప్ప.. ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టడం లేదని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. అమరావతిలో రూ. 24,276 కోట్ల విలువైన పనులకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పక్కనే కూతవేటు దూరంలో ఉన్న విజయవాడ నగరంలో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నా.. ఇప్పటివరకు కనీసం రూ. వెయ్యి కోట్లు కేటాయించిన పాపాన పోలేదన్నారు. బుడమేరు వరదల సమయంలో రెండున్నర లక్షల కుటుంబాలు నష్టపోతే.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆదుకోలేకపోయారని ఆరోపించారు. ఓవైపు అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని చెబుతూనే.. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వేల కోట్ల రూపాయలు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. అవి కూడా చాలవన్నట్లు హడ్కో ద్వారా, కేఎఫ్ డబ్ల్యూ ద్వారా అప్పులు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు తీర్చవలసిన బాధ్యత మీపై లేదా..? అని సూటిగా ప్రశ్నించారు. గత ఆరున్నర నెలల కాలంలో 175 నియోజకవర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కేటాయించిన నిధులెన్నో ప్రజలకు వివరించాలన్నారు. అంతేగానీ చివరకు కరువు ప్రాంతాలను కూడా పట్టించుకోని విధంగా అమరావతి జపం చేయడం ఎంతవరకు సమంజసం మల్లాది విష్ణు అన్నారు. తాము అభివృద్ధికి, అమరావతికి వ్యతిరేకం కాదని.. కానీ నిధులన్నీ ఒకే ప్రాంతంలో కేంద్రీకరించడం ద్వారా హైదరాబాద్ తరహాలో మరో తప్పు జరుగుకూడదన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. పాలన అంటే కేవలం రాష్ట్ర సచివాలయం ఒక్కటే కాదని.. గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా కింది స్థాయి వరకు తమ హయాంలో సజావుగా పాలన సాగించినట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**అప్పుల ప్రభుత్వం** కూటమి ప్రభుత్వం పూర్తిగా అప్పుల ప్రభుత్వంగా మారిపోయిందని మల్లాది విష్ణు ఎద్దేవా చేశారు. తమ హయాంలో అప్పులు చేస్తే రాష్ట్రం మరో శ్రీలంక అయిపోతుందని లబోదిబోమన్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలందరూ ఇప్పుడెందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పులు డీబీటీ ద్వారా నేరుగా పేదల ఖాతాలలోకి వెళ్లిందని.. కానీ కూటమి సర్కారు తీసుకొచ్చిన రూ. వేల కోట్ల అప్పులు ఏమయ్యాయో..? సమాధానం చెప్పాలన్నారు. ఆరున్నర నెలల కాలంలో మొత్తం ఆదాయ, వ్యయాలు శ్వేతపత్రం ద్వారా ప్రజల ముందు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారత ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- సీపీఐ నాయకులు,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బేషత్తుగా క్షమాపణ చెప్పాలని,మంత్రివర్గం నుండి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి అని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మరియు, దళిత హక్కుల పోరాట సమితి (డి. హెచ్. పి. ఎస్) విజయవాడ నగర సమితి ల ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నివాళులర్పించి అమిత్ షాను వ్యాఖ్యలకు గురువారం నిరసన నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్, నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప ,నగర పార్టీ నాయకులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, కంచర్ల నాగేశ్వరరావు తోనం వీరయ్య ,కొడాలి ఆనందరావు లింగ బత్తుల శివకుమార్, డివిజన్ పార్టీ కార్యదర్శులు మురుగేషన్ రాము ,పగిడికత్తుల రాము, కొండపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ కే బేగ్ హైస్కూల్లో విద్యా సాల్ట్ ప్రోగ్రాం ఫౌండేషన్ లిట్రాసి,న్యూమరసి కోర్సులు ప్రారంభం





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో పాఠశాల విద్య సాల్ట్ ప్రోగ్రాం ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా తేదీ 19 నుండి 21 వరకు మూడు రోజులు పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిడిపిఓలు మరియు సూపర్వైజర్లకు ఎం.కే బేగ్ మున్సిపల్ ఉన్నత పాఠశాల అజిత్ సింగ్ నగర్ నందు నాన్ రెసిడెన్షియల్ రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ శిక్షణకు ఎన్టీఆర్ జిల్లా నుండి 99 మంది హాజరైయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి సుబ్బారావు , సమగ్ర శిక్ష ఎ.పి.సి జి. ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అంగన్వాడీ కేంద్రంలో ప్రవేశములు పెంచాలని కోరారు. విద్యాపరంగా జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని ఆకాంక్షించారు. అలాగునే ఏపీసి సమగ్ర శిక్ష జి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు క్రింది స్థాయికి సమర్థవంతంగా తీసుకుని వెళ్లి ఫలాలు అవుట్ కంసాధించాలని కోరారు. ఇంకా ఈ శిక్షణకు పి.లలిత్ మోహన్, డైట్ లెక్చరర్ ఎస్.అశోక్ బాబు ఏ.ఎమ్.ఓ సమగ్ర శిక్ష,వెన్యూ ఇన్చార్జిలుగా ఆర్. విజయ రామారావు ఎంఈఓ-2 విజయవాడ సెంట్రల్ మండలం అలాగునే బి. వెంకటేశ్వర్లు ,మండల విద్యాశాఖ అధికారి విజయవాడ నార్త్ మండలం అలాగునే ప్రథమ కోఆర్డినేటర్ సురేష్, ఎం.కే బేగ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ రామును పరామర్శించిన రాష్ట్ర క్షత్రియ డెవలప్మెంట్ డైరెక్టర్.



**కలిదిండి డిసెంబర్ 19 (వార్తా ప్రభ)**ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యుడు కలిదిండి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సేన విలేఖరి,అంకెం రామారావు( రాము) ను రాష్ట్ర క్షత్రియ డెవలప్మెంట్ , కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస రావు పరామర్శించారు. రాము తల్లి ప్రమీల రాణి ఇటీవల మృతి చెందిన పిమ్మట కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామంలో రాము గృహానికి వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని సంతానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమాని చిన్నికృష్ణ,అంద్రాజు సత్యనారాయణ,వాతాడి రాంబాబు,మోకా నాగమల్లేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## దోమలను నియంత్రించేందుకు విస్తృతమైన యాంటీ లార్వా ఆపరేషన్స్

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగర ప్రజలు దోమలు మరియు దోమల ద్వార కలుగు వ్యాధులను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం గుణదల లోగల బుడమేరు కాలువలో పూడికలు తీశారు. నగరంలో దోమలు మరియు వాటి ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించుటకు ఒకవైపు ఫాగింగ్, సైడ్ కాలువల్లో పూడికలు తీయటం, ఎమెల్ ఆయిల్స్ ప్రే లాంటి యాంటీ లార్వే ఆపరేషన్స్ తో పాటు బుడమేరు కాలువలో అత్యధిక పరికరాలైన ట్రక్సర్ మెషిన్, పడవలో మలేరియా వర్కర్స్ తో మరోవైపు లాంగ్ ఆర్మ్ తో విస్తృతంగా కాలువలో పూడికలను తీసి ప్రజలు దోమల ద్వారా కలుగు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు బయాలజీ సూర్యకుమార్ చర్యలు తీసుకున్నారు.

## ఈనెల 22న ఇబ్రహీంపట్నం లో మెగా జాబ్ మేళా

- జాబ్ మేళా బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
- విహెచ్ఎస్ గ్రూప్స్ మరియు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):**నిరుద్యోగ యువతి యువకులకు శుభవార్త ఈనెల 22న ప్రముఖ విహెచ్ఎస్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లోని ముత్తవరపు వెంకటేశ్వర-స్వర్ణ దేవి కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా గురువారం నాడు జాబ్ మేళాకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో విహెచ్ఎస్ గ్రూప్ మరియు తెలుగుదేశం పార్టీ సంయుక్తం గా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చొరవతో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. సుమారుగా 30కి పైగా ఎమ్మెన్సీ మరియు స్థానిక కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్ననున్నాయి. 2 వేల కు పైగా ఉద్యోగాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అప్సర్ జాబ్ మేళా కో-ఆర్డినేటర్లు గా వ్యవహరించనున్నారు. కావున మైలవరం నియోజకవర్గ యువతీ యువకులు ఈ జాబిలల్లో పాల్గొని భవిష్యత్తు పునాదులు వేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరారు. బ్రోచర్ ఆవిష్కరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, జంపాల సీతారామయ్య,రామినేని రాజా,మొహమ్మద్ నేహా,సీఈఓ కృష్ణ, హెచ్ ఆర్ మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువను మింగేస్తున్నారు

- 30 అడుగుల కాలువ మూడు అడుగుల కుదించిన కబ్జాదారులు
- ఇటీవల కేతనకొండ ముంపుకు ఇదే కారణం



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20( వార్తా ప్రభ ప్రతినిధి ): -**మండల పరిధిలోని కేతనకొండ గ్రామం సిబిఆర్ అకాడమీ కు వెళ్లేదారి లో కొండపై నుండి వచ్చే వర్షం నీరు వెళ్లేందుకు కాలువ కబ్జా గురవుతుంది. సుమారు 60 అడుగులు ఉండాల్సిన కాలువ కాలక్రమంలో 30 అడుగులకు గుదించుకు పోయింది. దానిని కబ్జాదారులు 3 అడుగులకు మింగేసారు. కాలువను పూడ్చి నిర్మాణాలు చేస్తున్నారు. దీంతో వర్షం వచ్చినప్పుడు కొండపై నుంచి వచ్చిన నీరు వెళ్లే దారి లేక గ్రామం ముంపుకు గురవుతుంది. ఇటివల కేతనకొండ గ్రామం వరద ముంపు కు గురవటానికి ప్రధాన కారణం ఇదే అని గ్రామస్తులు వాపోతున్నారు. బుధవారం నాడు కాల్వపై నేషనల్ హైవేకి సమీపంలో మరో అక్రమ నిర్మాణం చేసేందుకు ప్రయత్నం మొదలుపెట్టారు. ఇనుప బడ్డీని ఏర్పాటు చేసి నిర్మాణం చేసేందుకు మెటీరియల్ తరలించారు. దీనిపై అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారులు స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వపై అక్రమ నిర్మాణాలు తొలగించాలని గ్రామస్తుల కోరుతున్నారు.

# పర్యాటకులను ఆకర్షించేలా కొండపల్లి ఖిల్లా అభివృద్ధి

**కొండపల్లి ఖిల్లా పై మౌలిక వసతులను కల్పించేందుకు కృషి**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**





**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):**-జిల్లాలో చారిత్రక ప్రాశస్త్యం కలిగిన కొండపల్లి ఖిల్లా ఔన్నత్యాన్ని భావితరాలకు చాటి చెప్పడంతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా సాంస్కృతిక, పురావస్తు, మ్యూజియం, టూరిజం శాఖల సమన్వయంతో కొండపల్లి ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.ఇబ్రహీంపట్నం సమీపంలోని కొండపల్లి ఖిల్లా అభివృద్ధి చేసేందుకు గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. వాణి మోహన్ ఇతర అధికారులతో కలిసి కొండపల్లి ఖిల్లాను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాకు తలమానికమైన కొండపల్లి ఖిల్లాను అభివృద్ధి చేసి పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అత్యంత ప్రాశస్త్యం కలిగిన ఖిల్లా చరిత్రను సజీవంగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. 2019వ సంవత్సరంలో కొండపల్లి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. కొండపల్లి కోట చరిత్ర సజీవంగా నిలిపే విధంగా మరమత్తులు నిర్వహించి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఖిల్లాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఫోటోను యాప్ ద్వారా అండ్రాయిడ్ ఫోన్లో స్కాన్ చేసుకుని ఆ చిత్రం యొక్క విశిష్టతను తెలుసుకునేలా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గతంలో పునరుద్ధరించిన కొండపల్లి పోర్టు నిర్వహణ క్రమేపి తగ్గిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047లో విజన్ డాక్యుమెంట్లో పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. కొండపల్లి పోర్టులో ఉన్న మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా ఆలోచన చేస్తున్నామన్నారు. కొండపల్లి ప్రాంతానికి, ఖిల్లాకు మరింత ప్రచారం కల్పించి రాష్ట్రంలోనే గాక ఇతర రాష్ట్రాల పర్యాటకులు తప్పనిసరిగా కొండపల్లిని సందర్శించాలన్న దృక్పదాన్ని కల్పిస్తామన్నారు. ప్రభుత్వం నుండి విడుదల చేసే నిధులతో పాటు జిల్లా యంత్రాంగం పరంగా కొండపల్లి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి జి. వాణి మోహన్ మాట్లాడుతూ దాదాపు 10వ శతాబ్దం కాలం నుండి స్వాతంత్ర్యం సిద్ధించే వరకు అనేక మంది రాజులు కొండపల్లి కోట నుండి పరిపాలన సాగించేవారన్నారు. ఎంతో చారిత్రాత్మికమైన కొండపల్లి కోట దాదాపు శిధిలావస్థలోకి చేరుకున్న తరుణంలో 2019 సంవత్సరంలో కొండపల్లి కోటను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొండపల్లి కోటను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా మరమత్తులు, మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రత్యేక రోజులలో కొండపల్లి పోర్టు నందు పర్యాటకులను ఆకర్షించే విధంగా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హంగులు ఆర్భాటాల ఖర్చులేకుండా సహజసిద్ధమైన వాతావరణంలో శుభకార్యాలు నిర్వహించుకునేలా ప్రజలలో అవగాహన కల్పించాలని ఆలోచన చేస్తున్నామని తద్వారా కొండపల్లి కోటకు మరింత ప్రాచుర్యం ఏర్పడుతుందని వాణి మోహన్ తెలిపారు.కొండపల్లి ఖిల్లా పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట టూరిజం శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వై.వి. ప్రసన్నలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి ఏ. శిల్ప, సహాయ టూరిజం అధికారి డి. గోపాల్, పురావస్తు శాఖ ఉపసంచాలకులు ఓ. రామ సుబ్బారెడ్డి, పి.. సురేష్, సహాయ సంచాలకులు స్వామినాయక్, నరసింహ నాయుడు, ఎస్. వెంకట్రావు, డివియం చైతన్య, స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాణి అహల్యాబాయి" జీవిత చరిత్రను వివరిస్తూ సెమినార్




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కళాశాలలో గురువారం కళాశాలలో ఐ.సీ.సీ విభాగ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ. రమాదేవి అధ్యక్షతన మహిళా విద్యార్థులకు "మన వారసత్వ స్ఫూర్తి కర్తృత్వశాలిని రాణి అహల్యాబాయి" జీవితచరిత్రను వివరిస్తూ సెమినార్ నిర్వహించారు.ఈ కర్యాక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.యన్. మంగదేవి , తెలుగు విభాగాధిపతి, మేరిస్‌స్టెలా కళాశాల వారు మాట్లాడుతూ మాతృశక్తి ఎంత శక్తిమంతంగావుంటుందో ఎంతగా పనిచేస్తోందో అదంతా అహల్యాబాయి చేసి చూపించింది. అహల్యాబాయిఆదర్శప్రాయమైంది. తన జీవితం ద్వారా ఆ ఆదర్శతత్వాన్ని మనకి అందించింది. ఆమె చేసినపనులన్నీచాలా ప్రత్యేకమైనవి. ఆనాటి పాలకులందరూ ఆమెను దేవతా స్వరూపంగానే భావించేవారు. భారతదేశసంస్కృతికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారు.ఈ సెమినార్ ఆమె జీవితం, విజయాలు మరియు వారసత్వాన్ని లోతుగా పరిశోధించడం మరియుఆమె దృష్టి మరియు నాయకత్వం భవిష్యత్ తరాలను ఎలా ప్రేరేపిస్తుంది మరియు మార్గనిర్దేశం చేయగలదోఅన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. యుద్ధవిద్యలలో స్త్రీలను ప్రోత్సహించి ఒక మహిళా సేనను ఏర్పరిచారు.వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా చేశారు. కాలువలు, చెరువులు త్రవ్వించి వ్యవసాయ అభివృద్ధికిపాటుపడ్డారు. మహారాణి అహల్యా బాయి హోల్కర్ (1725 మే 31 1795 ఆగస్టు 13), మరాఠాలుపరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హోల్కరు వంశ రాణి. రాజమాత అహల్యాబాయి మహారాష్ట్రలోనిఅహ్మద్ నగర్ ప్రాంతానికి చెందిన చొండి గ్రామంలో జన్మించారు. నారీశక్తికి ప్రతీక అహల్యా బాయి.ఇండోర్లోని విమానాశ్రయానికి దేవి అహల్యా బాయి హోల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారు.ఆర్కిటెక్చర్, పాలన మరియు సామాజిక సంక్షేమానికి రాణి అహల్యాబాయి చేసిన సేవలు నేటి యువతరాన్నికి ఒక్క ఆదర్శంగా నిలుస్తాయన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- మంత్రివర్గం నుండి అమిత్ షాను తక్షణమే బర్తరఫ్ చేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర మంత్రివర్గం నుండి ప్రధానమంత్రి అమిత్ షా ను తక్షణమే బర్తరఫ్ చేయాలని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు.ఏఐసీసీ పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి గఆదేశాలతో కొండపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగానికి ఘోర అవమానమని,బీజేపీ పార్టీ మరియు మోడీ – అమిత్ షా ల అహంకారానికి నిదర్శనం అని అన్నారు.అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధానమంత్రి మోడీ సమర్ధించటం దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి బీజేపీ తమ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలనే దురుద్దేశం తోనే ఈ వ్యాఖ్యలు అని అన్నారు. ఇదంతా సంఘ్ పరివార్ కుట్రలో భాగమేనని,మణిపూర్ లో జరుగుతున్న సంఘటనలు కు ప్రధాని ఇంతవరకు స్పందించకపోవడం దేశప్రజల దురదృష్టం అని అన్నారు. అలాంటి వ్యక్తులు పరిపాలనలో మనం ఉండటం మన కర్మ అని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్,నాయకులు అక్కల ప్రసాద్,రాగాల రాము,చెరుకు ఆనందరావు,పోతురాజు థామస్ పాల్,అక్షయ్,అజయ్,బంటి ,ఉప్పతల శ్రీను మరియు గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్ కు ఘన సన్మానం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అజీజ్ ను ముతావల్లిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హాజీ కేఎం షకీల్ షఫీ నేతృత్వంలో గురువారం విజయవాడలో ఘనంగా సన్మానించారు. వక్ఫ్ బోర్డు కార్యాలయంలో చైర్మన్ ను రాష్ట్ర ముతావల్లిల సంఘ నాయకులు కలిసి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ముతావల్లీలు, దర్గా కమిటీల సమస్యలను అజీజ్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం షకీల్ షఫీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అజీజ్ ను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముతావల్లీలు ఎదొర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, చాలా సావధానంగా విని అన్నీ



పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు. అందరినీ కలుపుకొని ప్రతి దర్గా, మసీదు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా గడువు ముగిసిన ముతావల్లీలకు అర్హత ఉంటే రెన్యువల్ చేస్తామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే అందరినీ కలుపుకొని కమిటీలు నియమించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటామని చైర్మన్ చెప్పడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కర్నూలులో వక్ఫ్ బోర్డు రీజనల్ ఆఫీసు ఏర్పాటు చేయాలని కోరగా, న్యాయపరమైన సలహాలు తీసుకుని ఆ దిశగా ముందుకు వెళతామని చెప్పారని తెలిపారు. వక్ఫ్ ట్రిబ్యునల్ ను సక్రమంగా పని చేసేలా చూస్తామని, దర్గాలు, మసీదులకు ఆదాయం వచ్చేలా వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పెట్రోల్ బంక్ లు వంటి వాటికి చట్టబద్ధంగా లీజుకు ఇచ్చే అంశాలను కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా ముతావల్లీలు, దర్గా, మసీదు కమిటీలు, వక్ఫ్ బోర్డు పాలక మండళ్లు అందరూ కలిసి పని చేసి మైనారిటీల అభివృద్ధికి పాటుపడేలా చూస్తామని చైర్మెన్ చెప్పడం చాలా సంతోషంగా ఉందని షకీల్ షఫీ అన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.




**విజయవాడ డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన బకాయిల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల మీద దృష్టి సారిస్తుంది అన్న ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి అన్నారు. ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఏపీ ఎన్జీవో హోమ్ నందు జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు కెవీ శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఉద్యోగులకు రావలిసిన పెండింగు బకాయిలైన ఆరు విడతల కరువు భత్యం, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితంలేదన్నారు. కనీసం ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన కూడా చేయని పరిస్థితులు ఉండేదికాదన్నారు. అటువంటి పరిస్థితుల నుండి ఉద్యోగుల ఆకాంక్ష మేరకు నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక



వాతావరణం ప్రదర్శిస్తుందన్నారు. ఉద్యోగులకు చీకటి రోజులు తొలగిపోయి కొద్ది కొద్దిగా చీకటినుంచి వెలుగువైపు చూడగలుగుతున్నామన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల గురించి రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో ఉద్యోగుల బకాయిలను చెల్లించేలా కృషి చేస్తామన్నారు. పీఆర్సీ కమిటీకి కమిషన్ ను నియమించి నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళమని . పీ ఆర్ సీ నివేదిక సమర్పించేలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసామన్నారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడంలో ఉద్యోగులు మరింత సహకరించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందని శివారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం కృషి చేస్తోందన్నారు . ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి పటిష్టమైన నాయకత్వం కావాలని విద్యాసాగర్ రాష్ట్ర నాయకుడు భాద్యతలు చేపట్టాలని కోరుతున్నానన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు చేయవలసిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఉద్యోగుల బకాయిలను చెల్లింపుపై దృష్టి సారించే దృక్పధం ఉందన్నారు. ఉద్యోగులకు సంబంధించి బకాయిలతో పాటు ఏపీజిఎల్ ఐ, జిపిఫ్, సరెండర్ లీవ్ వంటి బిల్లుల చెల్లింపులు జరిపేలా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ నెలాఖరికి ఖాళీ కానున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి ఎ. విద్యాసాగర్ గారిని ఎన్నుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి రంగారావు.జిల్లా కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, సహాధ్యక్షులు పి. రమేష్, కోశాధికారి బి. సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎం. రాజుబాబు, డి.విశ్వనాథ్, సిహెచ్. దిలీప్ కుమార్, వి. నాగార్జున బి.వి. రమణ ఎం. గోపాల కృష్ణ, ఆర్. శ్రీనివాసరావు, బి. నాగేంద్రరావు, మహిళ ప్రతినిధి కె. శివలీల, నగర అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ జిల్లాలోని వివిధ తాలూకా యూనిట్లకు చెందిన అధ్యక్షా కార్యదర్శులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రేమ మందిరం సత్యసాయి ప్రశాంతి నిలయం

**డిసెంబర్ 14,15,16 కృష్ణా జిల్లా పర్తి యాత్ర వైభవం.**

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది).**



మానవ కోటి బహుముఖ బాధలకు, సర్వ భయాలకు చక్కటి మార్గం మన సనాతన ధర్మంలోనే దాగి ఉందని...అది సులువుగా గ్రహించడానికి సత్యసాయిబాబా బోధలను అనుసరించి జీవితాన్ని ఫలప్రదం ప్రేమప్రదం చేసుకోవచ్చని గ్రహించిన వారు ధన్యులు. ఈ మాటలు ఎక్కడో విని చెబుతున్నవి కాదు. చవిచూసి చెబుతున్నవి. పర్తి యాత్ర పేరుతో సత్యసాయి 99 వ జన్మదినం నుంచి వంద లేదా శతజయంతి ఉత్సవాలకు ప్రేరణగా కృష్ణా జిల్లా నుంచి 3000 మందితో ఆధ్యాత్మిక యాత్రను రూపొందించారు కృష్ణా జిల్లా సత్యసాయి సేవా సంస్థల వారు. దానికి కొమరగిరి చంద్రశేఖర్ అధ్యక్షులు. చలసాని అన్నపూర్ణ, కొలుసు రవికుమార్ తదితరులు గుడివాడ సారథులు. మూడు రోజుల పాటు 2024 డిసెంబర్ 14,15 మరియు 16 వ తేదీలలో అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భారీ కార్యక్రమాలు పెట్టారు. ఇందుకోసం ఆరు నెలల ముందు నుంచే భక్తుల సమీకరణ ప్రారంభించారు. ఈ సమీకరణ జరిగిన విధానం చూస్తే...పుట్టపర్తి సత్యసాయి బాబా తన సమాధి నుంచే ప్రేరణ అందించగా కొన్ని దివ్య దారులు తెరుచుకున్నాయి అనిపించేలా స్త్రీ బాల వృద్ధులు అనే బేధం లేకుండా 600 కిలోమీటర్ల పర్తి యాత్ర కొరకు సాధారణ భక్తులు కృష్ణా తీరం నుంచి బారులు తీరారంటే అతిశయోక్తి ఎంతమాత్రం కాదు అనిపించింది. కళ్ళు చెదిరే అందంతో రసమయ భక్తి శ్రద్ధలతో తనువు మనసు పలికే ఒకే ఒక నామం సాయిరాం వారి నోట లక్షలాదిగా మారుమ్రోగింది. సాయిరాం సాయిరాం అంటూ కృష్ణా జిల్లా గ్రామ గ్రామాల నుంచి అంచనాలకు మించి ప్రజలు ఎలా హాజరయ్యారో చూస్తే ముక్కున వేలు వేసుకోవలసిందే. ఎవరి డబ్బులు వారు ఖర్చు పెట్టుకుని వివిధ రవాణా సౌకర్యాల ద్వారా... మూడు రోజులు వసతి గృహాలు సత్యసాయి సంస్థలో చాలకుంటే బయట కూడా ఖర్చులు వారే భరించి... కేవలం సత్యసాయి బాబా ప్రేమామృత వాత్సల్యం వర్షించాలని తరలిరావడం ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక ప్రగతిలో ఓ మైలురాయి వంటిదని గర్వించక తప్పదు. ప్రకటించక తప్పదు. ఈ పరిణామం సత్యసాయి బాబా భౌతికంగా ఉన్ననాడు జరగడం యథాలాపంగా భావించవచ్చు. కానీ వారి దివ్య చరితము, దివ్య పథం, దివ్య సమాధి నుంచే అలుముకున్న అచంచలమైన విశ్వాసం సమగ్ర తత్వం గా ఇప్పటికే ప్రపంచం నలుమూలలా నిండి ఉంది. 2011 లో వారి దేహాంతర వాసం ప్రశాంతి నిలయంలోనే ఉంది. కానీ వారి దివ్యాత్మ శక్తిని వారి కరుణా వర్షాన్ని, వారు బోధించిన జ్ఞానాన్ని, వారు చూపించిన త్యాగాన్ని, వారు రూపొందించిన మార్గాన్ని సామాన్య ప్రజల చెంతకు చేర్చే ప్రయత్నం నిర్విఘ్నంగా కొనసాగుతోందని ఈ మూడు రోజుల కృష్ణా జిల్లా పర్తి యాత్ర పూర్తిగా నిరూపించింది. గుడివాడ నుండి మిత్రులతో కలిసి మొదటిసారి వెళ్ళిన సందర్భంలోసత్యసాయి బాబా అవతారం విశిష్టత ఇప్పుడు ప్రజలకు మసక వీడి స్పష్టమవుతోందని అనిపించింది. ఒక జర్మన్ భక్తునితో మాట్లాడినప్పుడు ఈ విషయం రూఢి అయింది. 36 సంవత్సరాల క్రితం సత్యసాయి బాబాతో ఆ భక్తునికి సంబంధం ఏర్పడింది. తొమ్మిది సార్లు ఆ భక్తునికి క్యాన్సర్ తగ్గించారు స్వామి అని చెప్పారు. అంతే కాదు తన భార్యను , తన కుటుంబాన్ని అత్యంత ప్రమాదకర రోడ్డు ప్రమాదాల నుంచి నమ్మశక్యం కాని విధంగా బయటపడేశారు స్వామి అంటూ ఆ విదేశీయుడు తాను అనుభవించిన తపనను, ప్రదర్శించిన ఆర్తిని, వ్యక్తం చేసిన పద్ధతిని, ఉబికిన కన్నీళ్ళను, వాటిని నొక్కి పెట్టిన విధానాన్ని చూశాక.... బాబా భౌతికంగా లేకపోయినా ఆ విశ్వాసం కృతజ్ఞత భావం నేటికీ అనుభవంలో కలిగిన విదేశీయుని భక్తి భావం ఎంత మిన్న అయినదో చెప్పవచ్చు. ఈ దేశంలో అలా భక్తులను అనేకానేక విపత్కర పరిస్థితుల నుండి రక్షించిన నమ్మలేని నిజాలు మహత్యాలు చూపించిన సద్గురువులు జగద్గురువులుకు ఎన్నడూ కొదువ లేదు ??. షిరిడీ సాయి తదుపరి అవతారం తానేనని ప్రకటించిన విశ్వాత్మ సత్యసాయి మాటలను నీటి మూటలుగా కొట్టేసి వారిపై ప్రజలకు భయభ్రాంతులను సృష్టించిన కారణంగానే వారిలోని ప్రేమాద్భుత మూర్తిని గుర్తించడంలో వారు జన్మించిన ఆంధ్రదేశంలోనే కొంత తడబాటు జరిగింది అనిపించింది. కానీ మిగిలిన ప్రపంచానికి ఆయనేమిటో కొన్ని దశాబ్దాల క్రితమే ప్రేమ సందేశం అందింది. అలాంటి వారంతా ఆయనను అతుక్కు పోయారు. ఎందుకంటే అంతరంగం ఏ నిజంతో ఆనందాన్ని అనుభవిస్తుందో దానిని అనేక రెట్లు అధికంగా ఈ ప్రపంచానికి పంచడానికి హృదయం ఉద్యమిస్తుంది. సత్యసాయి సాక్షాత్తూ భగవంతుని అవతారం అనేది ఎంతో మధురమైనది వాస్తవమైనది అని గ్రహించడానికి పెద్ద పెద్ద గ్రంథాలు చర్చలు అవసరం లేదు . ఆయన గ్రామ సేవే రామ సేవ... ప్రేమించు ప్రేమ పంచూ ప్రేమతో జీవించు వంటి బోధలు దైవాంశ సంభూతులకే సాధ్యం. మంచిమాట చెప్పడం ఈ లోకంలో అందరికీ సులువే. కానీ ఆచరించి చూపడం జీవితాన్ని ఆ దిశలో తాను నడుస్తూ కోట్లాదిమందికి మార్గదర్శకంగా నిలవడం అవతార పురుషులకే సాధ్యం. సత్యసాయి అలాంటి అవతార పురుషులు అనడంలో సందేహమే లేదు.ప్రతి వంద సంవత్సరాలకు ప్రజల గమనం ఆలోచనా విధానం పదునుగా మారుతుంది. ఈ సత్యాన్ని గ్రహిస్తే సత్యసాయి బాబా భగవత్ అవతార అవసరం ఆయన కన్నా కూడా మనకే ఎక్కువని తెలుస్తుంది. మన భారత భూమి వేద నాగరికత కు మూలం. అందుకు సంబంధించిన సనాతన ధర్మానికి ఈ దేశం పుట్టినిల్లు. వేదాలు సర్వ వాఙ్మయానికి ఆధారభూతమైన ఘన సంపద. వాటిని మారుతున్న కాలానికి అనుగుణంగా పదునెక్కుతున్న మానవ మేధస్సు, వృద్ధికి తగురీతిగా వ్యాఖ్యానం చెప్పే మహాత్ములు మహర్షులు అవతరించక పోతే ఆ అమూల్యమైన జ్ఞాన భాండాగారం అంతా కాలగమనంలో మరుగున పడుతుంది. ఈ ప్రయత్నం నిర్విఘ్నంగా కొనసాగేలా ధర్మం పరిఢవిల్లేలా మన మహర్షులు ఒక ప్రణాళిక రచించినట్లు అందుకు దైవాంశ సంభూతులు అవతార పురుషులుగా దిగి వస్తూ ఉంటారని గ్రహించాలి. సృష్టి స్థితి లయ అంతా ఇలాగే నిర్దేశితం. ఇది గ్రహించడమే భారతీయుల ప్రత్యేకం.మనం ఎవరిని కలవాలి, మనలను ఎవరు కలుస్తారు, మనతో కలిసి ఎవరు పయనిస్తారు, మన జీవన ప్రయాణం అంతా లిఖితం. ఏ కష్టం ఏ సుఖం కూడా కర్మ సిద్ధాంతం ప్రకారం విధి లిఖితమే. కాకుంటే నీవు ఏ దారిలో అనేది మాత్రం నీదే నిర్ణయం. నీ కష్టం ధృతి తగ్గించడమో కర్మను తాము స్వీకరించి నిన్ను రక్షించడమో దైవాంశ గల గురువు చేయగల సహాయం. అందుకు నీలో నిండిన విశ్వాసబలమే ఆధారం. సత్యసాయి చీటీ రాసి నీ మనసు విప్పుకునే త్రోవ చూపిన సులభదైవం. దయ గల వాడే దైవం. అది సత్యసాయిలో టన్నుల కొద్దీ ఉన్న బంగారం. ఆ బంగారం అన్నదే ఆయన పిలుపు. నీ తలపులలో ఆయనను నిండారా నిలుపు. ఆయన తెరియు నీకై తన హృదయ వాకిలి తలుపు.

**భాగం –1 సశేషం.** మొదటి ఫోటోలో సత్యసాయి బాలుడుగా ఉన్నప్పుడే ఆయనలో దైవత్వాన్ని కనుగొని కృష్ణుడిని యశోధలా పెంచిన కరణం సుబ్బమ్మ గారికి మనవడు చంద్రశేఖర్...

**రెండు:** గుడివాడ రైల్వే స్టేషన్లో మాకు మా ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు మాటూరి రంగనాథ్...

**మూడు:** ఏడు ఎకరాల్లో విస్తరించిన తిమ్మమ్మ మర్రిమాను చెట్టు 1200 సంవత్సరాల నాటి చెట్టు వద్ద గిన్నీస్ రికార్డు



# ఇమామ్ లు,మౌజన్లకు గౌరవ వేతనంకొనసాగింపు

**మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని రూ. 5000 ఆదాయం లేని మస్జీద్ ల ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనాన్ని కొనసాగిస్తూ జీవో నెంబర్. 131 ను గురువారం జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇమామ్ ల గౌరవ వేతనాన్ని రూ. 10000, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ. 5000 ప్రకారం కొనసాగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని 5 వేల మస్జీద్ లకు ప్రభుత్వం కల్పించే గౌరవ వేతనం కొనసాగింపు అందుతుందని మంత్రి తెలిపారు. గౌరవ వేతనం కొనసాగింపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 5000 ఆదాయం లేని మస్జిద్ ల ఇమాములు మౌజన్ లకు గౌరవ వేతనం కొనసాగించడానికి సంవత్సరానికి రూ.90 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం కు అడుగడుగునా విఘాతం కల్పించి, మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఏర్పాటులో కూడా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఏర్పడిన గందరగోళాన్ని, పరిపాలన శూన్యతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నియమ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన వక్ఫ్ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు. రాష్ట్రంలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరుపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీ లో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, ముఖ్య అధికార బృందంతో మంత్రి కూలంకషంగా చర్చించారు.

# రాబోయే తరానికి దిక్సూచి క్రీడా యాప్

**క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు**

**దేశంలో డిజిటల్ సర్టిఫికెట్స్ అందించే తొలి రాష్ట్రం ఏపీ**

**రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి**

**విజయవాడ డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన సేవలు అందించే దిశగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. విజయవాడ లెమన్ ట్రీ హోటల్ లో గురువారం క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్రీడా యాప్ ను, క్రీడా పాలసీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందుకుని క్రీడారంగంలో కూడా నూతన ఆవిష్కరణలకు కూటమి ప్రభుత్వం అంకురార్పణ చేసిందన్నారు. క్రీడా సంఘాలకు, క్రీడాకారులకు, క్రీడా పోటీల సమాచారానికి సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని అందించే దిశగా క్రీడా యాప్ ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. క్రీడ యాప్ ద్వారా క్రీడాకారులకు ఏ విధంగా మెరుగైన సేవలు అందించాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నూతన సాంకేతిక పరిజ్ఞానానికి పెద్ద పీట వేస్తారని, ఆయన సూచనల మేరకు రాష్ట్రంలో రాబోయే కాలంలో క్రీడాకారుల భవిష్యత్తుకు గట్టి పునాదులు వేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్యమంత్రి నూతన ఆలోచనలను పొందుపరచి, ఎన్నో విషయాల కలయికగా రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండే విధంగా క్రీడా పాలసీ తయారు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రోత్సాహకాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను క్రీడా విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను జాతీయ స్థాయిలో ఏ విధంగా ప్రోత్సహించాలి, అమరావతి కేంద్రంగా 2027 లో జాతీయ క్రీడా పోటీలు నిర్వహించే విధంగా అడుగులు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని, ఎన్నో అవమానాలను క్రీడాకారులు, అసోసియేషన్లు ఎదుర్కొన్నాయన్నారు. గత ప్రభుత్వం ద్వారా క్రీడా రంగంలో ఉన్న అందరికీ ఐదు సంవత్సరాలు కన్నీళ్లే మిగిలాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే క్రీడా పాలసీ, క్రీడా యాప్ తీసుకొని రావడం జరిగిందన్నారు. మహోన్నతమైన వ్యక్తి నాయకత్వంలో క్రీడా శాఖ ద్వారా రాబోయే భావితరాలకు మంచి జరుగుతుందనే ఉద్దేశంతోనే మేమందరం ముందుకెళు న్నామన్నారు. విద్యా శాఖ, క్రీడా శాఖలు అనుసంధానంతో గ్రామీణ స్థాయిలో ఎలిమెంటరీ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండటం విద్యా శాఖ నుంచి క్రీడా శాఖకు తోడ్పాటు అందుతుందన్నారు. క్రీడా శాఖ లో ఫేక్ సర్టిఫికెట్లు అనే పెనుభూతాన్ని అంతం చేసి, టెక్నాలజీ పరంగా రాష్ట్రంలో కొత్త పుంతలు తొక్కే విధంగా ముందుకెళ్లుతున్నామన్నారు.. శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టమని, క్రీడాకారులకు డిజిటల్ సర్టిఫికెట్స్ అందించడం నూతన విధానానికి అంకురార్పణ అన్నారు. రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు క్రీడా పాలసీ ఉపయోగపడుతుందన్నారు. అర్హులకు పెద్దపీట వేయడానికి క్రీడా యాప్ ను తీసుకొచ్చామన్నారు. నకిలీ సర్టిఫికెట్స్ ను అరికట్టడానికి క్రీడా యాప్ ఒక మంచి సాధనమన్నారు. ఎంతో మంది క్రీడాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక స్ఫూర్తి అని అన్నారు. క్రీడా యాప్ లో అసోసియేషన్ల ద్వారా గాని, స్కూల్స్ ద్వారా గాని ప్రవేశం పొందవచ్చున్నారు. క్రీడా శాఖ కార్యదర్శి వినయ్ చంద్ మాట్లాడుతూ క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం క్రీడా యాప్ ఒక పెద్ద ముందడుగు అన్నారు. క్రీడా యాప్ కోచ్ లకు, క్రీడాకారులకు అందరికీ ఉపయోగపడుతుందన్నారు.శాప్ వీసీ మరియు ఎండీ గిరీషా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి ఒక మంచి క్రీడా పాలసీ తీసుకొచ్చామన్నారు. ఒలింపిక్స్ లో పతకాలు తీసుకొచ్చే వారు తెలుగు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్లు ప్రకటించటం క్రీడలకు మంచి ప్రోత్సాహకరమన్నారు. కార్యక్రమంలో ఆర్చరీ క్రాడాకారిణి జ్యోతి సురేఖ, కరాటే క్రీడా కారిణి పూజ, క్రీడాకారుల అసోషియేషన్లు, సంఘాలు, కోచ్ లు తదితరలు పాల్గొన్నారు.



# విజయవాడలో లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి

**కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీకి ఎంపి కేశినేని శివనాథ్ విజ్ఞప్తి**

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పి.ఎమ్.కె.వి.వై కింద శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై వినతి పత్రం అందజేత కేంద్ర సహాయ మంత్రిని ఆకట్టుకున్న ఎంపి కేశినేని శివనాథ్ ప్రతిపాదన నాలుగు రోజుల్లో నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకి ఆదేశాలు .ఆటో మొబైల్ రంగంలో అసంఘటిత సెక్టార్స్ లో పని చేస్తున్న లక్ష మంది కి పైగా కార్మికులకి మారిన సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యం పెంచుకునే విధంగా లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయించి ఆర్గనైజడ్ సెక్టార్స్ తో శిక్షణ ఇప్పించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (స్వతంత్ర బాధ్యత) సహాయ మంత్రి జయంత్ చౌధరీ కి వినతి పత్రం అందజేశారు. ఎంపి కేశినేని శివనాథ్ గురువారం పార్లమెంట్ లో కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీ ను ఆయన కార్యాలయంలో కలిసి విజయవాడ లోని ఆటో మొబైల్ రంగంలో అసంఘటిత సెక్టార్స్ లో పని చేస్తున్న ఆ లక్ష మంది కార్మికుల ప్రయోజనం కోసం లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు పై అంశంపై చర్చించారు. ఇందుకు విజయవాడ లో పి.ఎమ్.కె.వి.వై పథకం కింద వున్న ఒక సిల్క్ డెవలప్ మెంట్ సరిపోదని తెలిపారు. , ఆటోమొబైల్ రంగంలో వస్తున్న సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకునే విధంగా ఆటోనగర్ లో మెకానిక్స్, వర్కర్స్ అప్ గ్రేడ్ అయ్యేందుకు దాదాపు లక్షమంది కార్మికులకి లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ ఇప్పించాల్సిన అవసరం వుందని అభిప్రాయపడ్డారు. ఈ సెంటర్స్ ఏర్పాటు చేస్తే ఆ లక్ష మంది కార్మికులకు ఉపయోగకరంగా వుండటమే కాకుండా, ఈ రంగం వైపు యువత ఉపాధి అవకాశాలు ఎంచుకోవటానికి అవకాశం వుంటుందన్నారు. కియా మోటార్స్, అశోక్ లేలాండ్ వంటి ప్రముఖ భారీ వాహన కంపెనీలు విజయవాడ ప్రాంతంలో వాటి కార్యకలపాలను విస్తరిస్తున్నాయి. ఇందుకోసం కార్మికులకి మెకానికల్ ఎలక్ట్రికల్ సిస్టమ్స్, బి ఎస్ 6 వెహికల్ డయాగ్నోసిస్, ఫ్యూయల్ ఇంజెక్షన్ సిస్టమ్స్, పెయింట్, కోటింగ్ టెక్నాలజీ, ఆటో ఎలక్ట్రిక్ వెహికల్ ట్రైనింగ్ (భారీ వాహనాలకు) , లెటెస్ట్ డయాగ్నోస్టిక్ టూల్స్ అంశాలపై శిక్షణ అందించి నైపుణ్యం పెంచేందుకు, లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ అవసరం వుందని తెలిపారు. ఎంపి కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తి కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీను బాగా ఆకట్టుకుంది. తక్షణం సంబంధిత అధికారులకు ఈ అంశం పై నాలుగు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

- ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- కుప్పం ఎన్టీఆర్ సర్కిల్ లో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నారా భువనేశ్వరి

**కుప్పం,డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**:ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవకే అంకితమని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. పేద ప్రజలకు చేతనైనంత సాయం చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు గారు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను ప్రారంభించారని, ఆయన ఆశయాలను తాను ముందుకు తీసుకెళ్తున్నానని భువనేశ్వరి చెప్పారు. కుప్పం బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు , వినికిడి లోపం ఉన్నవారికి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ....ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ట్రస్ సభ్యులు, వాలంటీర్ల సహకారంతోనే ఇన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలుగుతున్నాము.



**ఎన్టీఆర్ ట్రస్ట్ తరవున సేవలను మరింత విస్తరిస్తాం:**హైదరాబాద్, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రక్తదాన శిబిరాలు ప్రారంభించాము. వీటి ద్వారా 8.4 లక్షలమంది లబ్ధి పొందారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న 226 మంది చిన్నారులకు ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యం అందించాము. అలాగే ట్రస్ట్ తరపున మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాము. వీటి ద్వారా 20 లక్షల 92 వేల మంది లబ్ధి పొందారు. మెడికల్ క్యాంప్స్ నిర్వహణకు రూ. 22.43 కోట్ల ఖర్చు చేశాము. ఎన్టీఆర్ సంజీవని క్లీనిక్స్ ద్వారా 2 లక్షల 15 వేల 601 మంది లబ్ధి పొందారు. ఉచిత మొబైల్ క్లీనిక్స్ వల్ల 86 వేల మందికి వైద్యం అందించాము.

**ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్య:** ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ గండిపేటలో స్కూలు, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నడుపుతున్నాము. దాని ద్వారా వచ్చిన లాభంతో ఆంధ్రప్రదేశ్ లోని చల్లపల్లిలో స్కూలు నడుపుతున్నాము. ఈ స్కూల్ ద్వారా పేద పిల్లలకు, టీడీపీ కార్యకర్తల కుటుంబాల బిడ్డలకు ఉచితంగా విద్య అందిస్తున్నాము. ప్రతి ఏడాది 300 మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నాము. స్కాలర్ షిప్స్ ద్వారా 4,250 మంది లబ్ధి పొందారు. ఇందుకోసం రూ. 3.44 కోట్లు ఖర్చు చేశాము. 20 వేల మందికి పైగా అనాథ పిల్లలు ఇక్కడ చదువుకుని ఐటీ సహా అనేక రంగాల్లో స్థిరపడ్డారు. విద్యార్థినులకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ కింద రూ. 2 కోట్ల 73 వేలు వెచ్చించాము. 150 మందికి ఉచితంగా డీఎస్సీ కోచింగ్ అందిస్తున్నాము. రూపాయి తీసుకోకుండా శిక్షణ అందిస్తున్న ఫ్యాకల్టీకి మనస్ఫూర్తిగా మాతో చేయి కలిపిన ఫ్యాకల్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ట్రస్ట్ తరపున కుప్పంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభించాము. 163 మంది మహిళలకు టైలరింగ్ లో 163 మందికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చాము. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రి ఫుల్ యాప్ తెచ్చాము. విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వాల కంటే ముందే స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఇప్పటి వరకూ 21 లక్షల మందికి ఆపన్నహస్తం అందించాము.

# ఏఐ వినియోగానికి ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది

**గూగుల్ వర్క్ షాపులో ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్**



**అమరావతి: డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పాలనా సౌలభ్యం కోసం విరివిగా వినియోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ అన్నారు. న్యూ ఢిల్లీలో గురువారం గూగుల్ కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై జరిగిన వర్క్ షాపులో ఆయన పాల్గొన్నారు. ఇటీవలే రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీతో గూగుల్ సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వినియోగానికున్న అవకాశాలు, యూస్ కేసెస్, ప్రభుత్వ ప్రాధాన్యాలు, తదితర అంశాలపై గూగుల్ ఢిల్లీలో వర్క్ షాపు నిర్వహించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సులో వస్తున్న మార్పులు, ప్రభుత్వ శాఖల్లో దాని ఉపయోగిత ఆవశ్యకత తదితర అంశాలపై గూగుల్ అధికారులతో ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారుల బృందం చర్చించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపానలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తును వినియోగించుకుని, పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మంరింత చేరువయ్యేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రభుత్వ సేవలన్నీ కూడా ప్రజలకు కేవలం ఒకే చోట అందేలా ఒక సింగిల్ సెర్చి బార్ సదుపాయం ప్రజలకు కల్పించాలని రాష్ట్ర ఐటీ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు సంకల్పించారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం సొంత చాట్ జీపీటీ ఏర్పాటు చేసుకోవడానికి, బ్లాక్ చైన్ టెక్నాలజీతో ప్రజలకు కావాల్సిన ధృవపత్రాలైన జనన, మరణ, కుల, ఆదాయ, నివాస, విద్యార్హతల సర్టిఫికెట్లను డిజిటల్ సేవలతో సులభంగా చేయాలనే దిశగా రాష్ట్ర ఐటీ శాఖ పనిచేస్తోందని, ఈ దిశగా కూడా గూగుల్ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ సేవలు పొందడానికి ప్రజలు ఎంలాంటి సంక్లిష్ట పరిస్థితులు ఎదుర్కోకుండా ప్రజలకు సరళతరంగా సేవలు అందేలా చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు సాంకేతిక ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వివియోగం ద్వారా పాలనలో విప్లవాత్మక ఫలితాలు రాబట్టాలన్నదే ప్రభుత్వ ఆశయమని ఆయన వివరించారు. గూగుల్ అధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలు, ఆశయాల మేరకు ప్రభుత్వ శాఖల్లో ఏఐని విస్తృతంగా ఉపయోగించుకని ఉత్తమ ఫలితాలు రాబట్టే విధంగా తాము సాంకేతిక సహకారం అందిస్తామన్నారు.

# వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):–** విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో మూలపాడు జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు విజయవాడ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఎం.వసంతరావు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వై.కొండలరావు, ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ ఇంజనీర్ వెంకన్న, స్కూల్ హెచ్ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గోపికా గీతం

**(తిరుప్పావై)**

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం మూడవ పాశురం:**

"ఒంగ్రు తై వల్ కుళల్ ఒయ్యనై ఉక్కమ్ నినైళ్
కొంగ్రు వన్ కువలయి పక్క మైకి పిట్టి
తంగ్రి కాళం దింగళ్ తటమే పుదనై
తంగ్రి కాళం దింగళ్ తటమే పుదనై
వంగ్రు నామ్ పార్తు ఉళ మాడి వర్ణం కొల్లు
చంద్ర పాళా చాత్తంగల్ చెయ్య పింకురై సేయా!"

**వివరణ:**సత్యసంధుడు మరియు మహాదాతగా పేరుపొందిన బలి చక్రవర్తి గురించి ఈ పాశురంలో ఆండాళ్ విశిష్టంగా చెబుతారు. ఆయనకు వామనుడైన శ్రీ మహావిష్ణువు ప్రాబల్యం చూపిస్తూ మూడడుగుల పుడమిని దానం చేయమని కోరాడు. బలి చక్రవర్తి తన ధర్మబద్ధమైన మనసుతో వెంటనే దానానికి సిద్ధమై, తోయమును వదలగా, శ్రీ వామనుడు త్రివిక్రమ అవతారాన్ని ధరించి జగత్తును కొలిచిన ప్రాభవాన్ని ప్రదర్శించాడు.ఆ గోపాలుడిని స్తుతిస్తూ, తన తిరునామాలను పాడుతూ, మనం ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా ప్రపంచానికి శ్రేయస్సు చేకూర్చవచ్చు. ఈ వ్రతానికి సంబంధించిన ఫలితాలు విశ్వమంతా శ్రేయస్సును ప్రసాదిస్తాయి.

1. **క్షామములు తొలగిపోవుట:** ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా దేశానికి పట్టిన క్షామాన్ని దూరం చేయవచ్చు. వర్షాలు సమృద్ధిగా కురిసి, భూమి సారవంతమై పంటలు పండుతాయి.
2. **నిలువెత్తు వంటలు మరియు సమృద్ధి:**వరి పంటలు ఆకాశాన్నంటేలా పెరుగుతాయి.పొలాలలో పెద్ద చేపలు సేదతీరుతూ కనిపిస్తాయి.కలువల మధ్య తుమ్మెదలు సేదతీరుతాయి, ప్రకృతి తన మహదైశ్వర్యాన్ని అందిస్తుంది.
3. **గోవుల ద్వారా పాలు పుష్కలంగా లభించుట:**గోవులు అధిక పాల ఉత్పత్తి చేస్తాయి, భాండాలు నిండిపోతాయి. యాదవులు, తమ పశువులతో సమృద్ధి పొందుతారు.
4. **ప్రపంచ శాంతి మరియు ఐశ్వర్యం:**ఈ వ్రతం లోక క్షేమాన్ని, ప్రజలకు శాంతిని, ఆనందాన్ని తీసుకురాగలదు. భక్తుల భవిష్యత్తు ప్రకృతి మరియు పరమాత్మ అనుగ్రహంతో వెలుగొందుతుంది.

**విలువు:**ఓ గొల్లభామలారా! మనం ఈ గోపాలుడి వ్రతాన్ని ఆచరించి, ఆయన ఆశీర్వాదాలను పొందుదాం. భగవంతుని పాదపద్మాలలో మనస్సును కేంద్రీకరించి, ఆయన మహిమలను స్మరించుకుందాం.ఈ పాశురం భక్తి, విశ్వాసం, మరియు ధార్మికతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. మనం చేయబోయే వ్రతం లోక సమృద్ధికి, ప్రకృతి సంపదకు, మరియు మన జీవితంలో సానుకూల మార్పులకు దారి చూపే ఒక పవిత్రమైన పద్ధతి అని ఈ పాశురం సారాంశం.

రండి! ఆ గోపాలుని వ్రతాన్ని ఆచరించుదాం.ప్రకృతి మరియు దేవుని అనుగ్రహాన్ని ఆస్వాదిస్తూ, ఈ వ్రతం ద్వారా విశ్వానికి శ్రేయస్సు కలిగిద్దాం.

ఆండాళ్ తిరువడిగలే శరణం

**రచయిత – వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# ఘనంగా కూటమి నాయకులు కొల్లి బాబి జన్మదిన వేడుకలు.



**కైకలూరు డిసెంబర్ 19 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం కూటమి నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) జన్మదిన వేడుకలు కైకలూరు నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి. కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొల్లి బాబి జన్మదిన వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కేక్ కట్ చేసి కొల్లి బాబికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు త్రినాధ రాజు, కూటమ నాయకులు పూల రాజి, జనసేన నాయకురాలు తోట లక్ష్మి , కూటమి నాయకులు తులసి పూర్ణచంద్రరావు, కొల్లి బాబి అభిమానులు గజమాలతో పూల బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి బాబి అభిమానులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులుమరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధాన్యమివ్వాలి

- సత్వర అనుమతుల జారీపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతం చేయాలి
- పారిశ్రామిక యూనిట్లకు రూ. 6.03 కోట్ల మేర ప్రోత్సాహకాలకు ఆమోదం

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, డిసెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్రప్రదేశ్2047 లక్ష్యాల సాధన దిశగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు ప్రాధాన్యమివ్వాలని.. పారిశ్రామిక సత్వర అనుమతుల జారీకి సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. ఈ ఏడాది జులై 26 నుంచి డిసెంబర్ 19 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 151 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటికే 133 ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు వివరించగా.. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం (2015–20), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2020–23), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2023–27) కింద ఎంఎస్ఎంఈ రంగానికి అందించే ప్రోత్సాహకాలపై గత ఆగస్టు 22న స్క్రుటినీ కమిటీ సమావేశం 48 క్లెయిమ్‌లకు రూ. 2.21 కోట్లు, అదేవిధంగా డిసెంబర్ 18న జరిగిన స్క్రుటినీ కమిటీ సమావేశం 31 క్లెయిమ్‌లకు రూ. 3.82 కోట్లు మేర ప్రతిపాదనలు పంపగా.. వీటిపై తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. పీఎంఈజీపీ వంటి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయిపట్టి నడిపించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి, పోటీతత్వం పెంపు తదితరాలకు సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు వీలుకల్పించే ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తిచేసేందుకు చొరవచూపాలన్నారు.

# ఏపీ ఫైబర్ నెట్ ను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చర్యలు

- 2019 కి 10 లక్షల కేబుల్ కనెక్షన్లు ఉంటే 2024 కి 5 లక్షల కనెక్షన్లకు తగ్గాయి
- గత పాలకులు 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారు
- దివాలా అంచున ఫైబర్ నెట్ సంస్థ %-% సంస్థ అప్పులు రూ. 1262 కోట్లు
- జీవీ రెడ్డి, ఛైర్మన్, ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్




**విజయవాడ, డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఇంటర్నెట్ కేబుల్ సర్వీసులను ప్రజలకు తక్కువ రేట్లకే అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014 లో ఎపి ఫైబర్ నెట్ ను ప్రారంభించారని, ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని ఎపి ఫైబర్ నెట్ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ ఫైబర్ నెట్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటి ఫలాలను ప్రజలు, ఉద్యోగులు చూశారన్నారు.. 2019 నాటికి పది లక్షల కనెక్షన్లు ఉండగా 2024 నాటికి కేవలం ఐదు లక్షల కనెక్షన్లు కు పడిపోయాయన్నారు. పది రెట్లు పెరగాల్సిన కనెక్షన్లు సగానికి తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. ఇంతమంది ఉన్నా ఎందుకు కనెక్షన్లు తగ్గాయో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ. 4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగాయన్నారు. ఈ ఐదేళ్లల్లో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారన్నారు.. పురోగమనం లేకపోగా తిరోగమనం దిశగా గత పాలకలు ఫైబర్ నెట్ సంస్థ ను మార్చారన్నారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసులో ఒక పద్దతి అనేది లేకుండా గతంలో సంస్థను నడిపారన్నారు.. ఐదేళ్లల్లో జరిగిన అవినీతి పై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు.. నివేదిక వచ్చిన పిదప పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.. గతంలో కేబుల్ ఆపరేటర్లను ఇబ్బందులకు గురి చేసినట్లు అంతేకాకుండా వారి నుంచి డబ్బులు కూడా వసూలు చేసి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు.. రూ. 1,262 కోట్ల రూపాయల అప్పు నేడు ఫైబర్ నెట్ సంస్థ పై ఉందని, ఆదాయం వచ్చే సంస్థ ను కూడా అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఫైబర్ నెట్ సంస్థను 2016 లో రూ. 3,580 కోట్ల తో అన్ని విధాలా ఏర్పాటు చేసి మొదలు పెట్టారన్నారు. అంతా సిద్ధం చేసిన సంస్థ కు గత పభుత్వ హయాంలో 6,800 కోట్ల రెట్టింపు ఖర్చు చేశారన్నారు. అన్ని విధాలా నెలకొల్పిన సంస్థ కు ఇన్ని వేల కోట్లు ఎలా ఖర్చు చేశారన్నారు. కేవలం మెయింటెనెన్స్ కు అన్ని వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియడం లేదన్నారు. అన్ని విషయాలపై విచారణ జరుగుతుందన్నారు. నియామక పత్రాలు లేకుండా ఫైబర్ నెట్ సంస్థ లో ఉద్యోగాలు ఇచ్చారని, వారు ఎక్కడ పనిచేస్తున్నారో తెలయకుండా ఉందని, ఒక్క వాట్సప్ మెసేజ్ తో ఉద్యోగం, వేల రూపాయలు జీతం ఇచ్చారన్నారు. ఇలా వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారని, వీరంతా వేరే చోట పనిచేస్తూ, సంస్థలో మాత్రం జీతాలు తీసుకున్నారన్నారు. విచారణ మొత్తం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం చేసిన అవకతవకల మొత్తాన్ని బయట పెడతామన్నారు. కేబుల్ ఆపరేటర్ లను స్థానికంగా ఉన్న విద్యుత్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, పోల్ కి వైర్లు ఉంటే తొలగించడం సరి కాదని, మీకు ఇబ్బంది ఉంటే మా దృష్టి కి తీసుకురమ్మని, ఇటువంటి చర్యలు చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. అనేక ఆరోపణలు వచ్చిన ఓ మహిళా ఉద్యోగినిని ఉద్యోగం నుంచి తొలగించామన్నారు. గతంలో వ్యూహం సినిమాకు 2.15 కోట్లు సంస్థ తరపున చెల్లించారన్నారు.. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా సంస్థతో ఒప్పందం జరిగిందన్నారు.. ఆ సినిమాకి 1863 వ్యూస్ మాత్రమే రాగా అంటే ఒక్కో వ్యూస్ కి 11 వేలు చెల్లించినట్లు అయ్యిందన్నారు.. ఇలా అనేక అవకతవకలు జరిగాయని నిర్ధారణ అయ్యిందన్నారు.. గతంలో అక్రమంగా ఎంపిక చేసిన వారిని పూర్తిగా తొలగిస్తామని, పూర్తి పారదర్శకంగా నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు.. కేబుల్ ఆపరేటర్ లతో సమావేశాలు పెట్టి ఫైబర్ నెట్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. స్టేట్ ఫైబర్ నెట్ కనెక్షన్లను రెండేళ్లలో 50 లక్షలకు పెంచుతామన్నారు.

## యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ







**హైదరాబాద్,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఓ బహుజనుడా... మనకు రాజ్యాధికారం రాదా... అనే ఆలోచన కలిగిస్తూ... వ్యాసరచన పోటీని నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ ను బీసీ ఐక్య వేదిక వ్యవస్థాపకులు బేరి రామచంద్రర్ యాదవ్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యాలయంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో... యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపకులు బడుగుల నాగార్జున యాదవ్, ఓబీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కిరణ్ , సెంట్రల్ యూనివర్సిటీ బీసీ సంఘం అధ్యక్షులు శివ ముదిరాజ్, కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## త్వరలో బీచ్ పార్కులోకి సందర్శకుల అనుమతి..



**కాకినాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** కౌడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బీచ్ పార్కు లోనికి త్వరలో సందర్శకులను అనుమతించడం జరుగుతుందని ఛైర్పర్సన్ తుమ్మల బాబు, వైస్ ఛైర్మన్ భావన తెలిపారు.కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్అథారిటీ కమిటీ సమావేశం గురువారం ఛైర్మన్, తుమ్మల రామస్వామి (బాబు) అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు అనగా, కాకినాడ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ SPCA (జంతు హింస నివారణ సంఘం) లో మౌలిక సదుపాయాల కల్పన మరియు కాకినాడ బీచ్‌కు మరిన్ని మెరుగులు దిద్దుట ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మరిన్ని నిర్మాణాలు తదితర అంశాలకు అనుమతులు ఇచ్చారు. ప్రతిష్టాత్మకమైన TU142M యుద్ధ విమాన ప్రదర్శనకు ఎంట్రీ టికెట్ ధర నిర్ణయించారు.ఈ సందర్భంగా ఛైర్మన్, తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరుకు కాకినాడ బీచ్ పార్క్ ప్రజల సందర్శనార్ధం అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌడా వైస్ చైర్ పర్సన్ భావన,సెక్రటరీ కాళీ బాబు, సూపరింటెండింగ్ ఇంజనిర్ R&B, కాకినాడ, జిల్లా పర్యాటక అధికారి, కాకినాడ జిల్లా., కాకినాడ, జనరల్ మేనేజర్, D.I.C పర్యావరణ ఇంజనీర్, కాలుష్యం కంట్రోల్ బోర్డ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదు - తహసీల్దార్ వెంకటేశ్వర్లు

**మైలవరం,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ప్రసుత్తం వాతావరణ శాఖ ప్రకటించిన విధంగా జి.కొండూరు మండలం పరిసర గ్రామాలలో తుఫాన్ ప్రభావం ఏమీ ఉండదని,అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని స్థానిక తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జి.కొండూరు మండలంలోని వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతు న్నప్పటికి కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం ను ఎప్పటి కప్పుడు మిల్లులకు లారీ ద్వారా చేరవేస్తున్నట్లు తెలియజేశారు.రెవెన్యూ, పౌరసరఫరాలు, సొసైటి సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయం తో రైతులను అప్రమత్తం చేస్తున్నారని వెల్లడించారు.జి.కొండూరు మండలంలో మొత్తం 8,600 ఎకరాలలో వరి వేశారని, ఇప్పటి వరకు 2, 894 ఎకరాలలో పంట కోత కోశారని తెలిపారు.50 టార్పాలిన్ పట్టాలు తహశీల్దారు కార్యలయంలో సిద్ధంగా ఉన్నాయని,టార్పాలిన్ పట్టా లు అవసరమైన రైతులు వారి వారి వీఆర్వో లను సంప్రదించాల్సిందిగా కోరారు.ఇప్పటికి 129 లారీల లోడ్లు మిల్లులకు తరలించడం జరిగిందని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటునట్లు తెలిపారు.48 గంటల్లో ట్రాక్ షిట్ మరియ ఎఫ్ టి ఒ జనరేట్ చేస్తునట్లు పేర్కొన్నారు.జి.కొండూరు మండలంలో మొత్తం 4, 357.96 మెట్రిక్ టన్నులు మిల్లులకు పంపించినట్లు తహశీల్దార్ తెలియజేశారు. 455 మంది రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన గంటల వ్యవధిలోనే రైతుల ఖ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నట్లు తెలిపారు

## బాపులపాడు పంచాయతీ లో ఆక్రమణలు తొలగింపు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి శేషపు పూర్ణేశ్వరి






**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో ప్రధాన రహదారుల్లో ఉన్న ఆక్రమణలను గురువారం పంచాయతీ కార్యదర్శి పూర్ణేశ్వరి ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డు, నూజివీడు రోడ్డు. లలో చాలావరకు తొలగించారు. గత 10 రోజుల క్రితమే ఆక్రమణదారులందరికి స్వచ్ఛందంగా తొలగింపు చేయాలని నోటీసులు జారీ చేశామని అయినా ఇంతవరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో పోలీస్ ల సహకారంతో, పంచాయతీ సిబ్బంది తో తొలగిస్తున్నామని ఇఓ శేషపు పూర్ణేశ్వరి తెలిపారు. మరో రెండు రోజుల్లో గుడివాడ రోడ్ విజయవాడ రోడ్ లోని మిగిలి ఉన్న ఆక్రమణలను సైతం తొలగింపు చేస్తామని ఆమె అన్నారు. రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపి ఉంచినా రాంగ్ రూట్లో ప్రయాణించి అవరోధం కల్పించిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ సురేష్ వెలుగుల హెచ్చరించారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కొమాళ్ళపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మూడవ వార్షిక మహోత్సవములో పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తో పాటు ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు చుట్టుపక్కల నుంచి విచ్చేసిన భక్తులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపులపాడు గ్రామ పంచాయితీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన ఎన్డీయే కూటమి నేతలు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు ఇటీవల ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లెపండగా – ప్రగతికి అండగా అనే కార్యక్రమంలో భాగంగా %వీ+చీ=జు+టా% స్కీమ్ ద్వారా కేటాయించిన నిధులతో గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి తీర్మానం చేసిన పలు సిసి, బిటి రోడ్లు నిర్మించేందుకు శంకుస్థాపనలు నిర్వహించడం జరిగింది. కాగా ఎన్డీయే కూటమి నేతలు నేడు బాపులపాడు మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో గ్రామ పంచాయితీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయా రోడ్ల నిర్మాణాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకోసం ఎన్డీయే ప్రభుత్వం ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు చిత్తశుద్ధిగా కృషి చేస్తున్నారని అందులో భాగంగా నేడు బాపులపాడు గ్రామంలో సిమెంట్ రహదారి నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. గ్రామంలో అనూకలంగా ఉన్న ప్రతి రహదారి నిర్మాణం కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి పనులు కూడా మొదలు పెట్టామని త్వరలోనే నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్పూరి సాయికళ్యాణి , దయాల రాజేశ్వరరావు, దుట్టా శివన్నారాయణ, అట్లూరి శ్రీనివాస్, గార్లపాటి రాజేశ్వరరావు, వడ్డి నాగేశ్వరరావు, తోట మురళీధర్,చిన్నాల లక్ష్మీనారాయణ, తాడిశెట్టి శ్రీను, వరిగంజి కిషోర్, కడవకొల్లు రాజేష్, తవ్వా కాసులు తదితర నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముళ్లపాడు లో రెవిన్యూ సదస్సు



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం ముళ్లపాడు గ్రామం లో గురువారం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న.నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి .బాలకృష్ణ, పెనుగంచిప్రోలు మండల తాహాసిల్దార్.శాంతి లక్ష్మి, దేవాలయ శాఖ అధికారి బొగ్గవరపు. రవీంద్ర, వివిధ ప్రభుత్వ అధికారులు , గ్రామరైతులు , ప్రజలు పాల్గొన్నారు. ఈ సదస్సులో వివిధ రకాల సమస్యల గురించి 12 అర్జీలు అందాయని గ్రామ రెవిన్యూ అధికారి దివాకర సుధశ్రీ తెలిపారు.

## ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే మిల్లుల కు పంపించండి- ఆర్ డి వొ కె.చైతన్య

- రోడ్డు పక్కన అరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించిన ఆర్ డి వో కె.చైతన్య



**మైలవరం,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రోడ్డు పక్కన ఎండబెట్టిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) కావూరి చైతన్య స్థానిక తహశీల్దార్ జి.బాలకృష్ణా రెడ్డి ని ఆదేశించారు.గురువారం జంగాలపల్లి లో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆర్ డి వొ చైతన్య రోడ్డు పక్కన ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు.రైతులతో వ్యక్తిగతంగా సంభా షించారు.రైతులు తాము పండించిన వరిని రోడ్డుపక్కన ఆరబెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన గుర్తించారు.ఆకస్మిక వర్షాలు లేదా ప్రతికూల వాతావరణ మార్పులు కారణంగా పంట నష్టపోయే అవకాశ ముందని, ఈ క్లిష్ట పరిస్థితిని గుర్తించిన ఆర్డిఓ ఎండిన వరి ధాన్యాన్ని భద్రంగా నిల్వ ఉంచి ప్రాసెసింగ్ కోసం నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు సూచించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.




## రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షాని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చెయ్యాలి

- కాంగ్రెస్ ఓపిసి సెల్ రాష్ట్ర ఛైర్మన్ నాగరాజు డిమాండ్



**పెడన,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ను మంత్రివర్గం గురించి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ ఓబిసి సెల్ రాష్ట్ర ఛైర్మన్ శొంఠి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడటం అంటే భారతదేశ ప్రజలను అవహేళన చేసినట్లే అన్నారు. ఆర్కిటెక్ట్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ అని బిరుదును పొందిన అంబేద్కర్ ను అమిత్ షా పార్లమెంట్లో అవమానించే విధంగా మాట్లాడటం ఏమాత్రం సరికాదని అన్నారు. విద్యా ఉద్యోగా లలో అందరికీ సమాన హక్కులు ఉండాలని దళితుల యొక్క హక్కుల కోసం ఎస్సీ ఎస్ టీ బీసీ మైనారిటీ అగ్రకులాలు అందరు కూడా అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ప్రజలందరూ గత 75 సంవత్సరాల నుండి ఎంతో సంతోషంగా దేశంలో స్వతంత్రంగా బతుకుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని సృష్టించిన గొప్ప నేత ఎన్నో మార్పులు చేర్పులు చేసి ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా భవిష్యత్ వర్తమాన కాలాల్లో ఎలాంటి కులమత బేధాలు రాకూడదని సమాన హక్కులు ఉండేలా బ్రతకడానికి బ్రతకడానికి రాజ్యాంగం ఉపయోగపడాలని అన్నారు.వాక్ స్వాతంత్రం కూడా రాజ్యాంగంలో అమలు చేసింది అంబేద్కర్ అనే విషయం మర్చిపోయి నోరందని అమిత్ షా పార్లమెంట్లో చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏమాత్రం సరికాదని శొంఠి అన్నారు.అదే పార్లమెంట్ సభలో షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఛైర్మన్ గా డిమాండ్ చేస్తున్నాను అని నాగరాజు డిమాండ్ చేసారు. దేశంలో అమిత్ షా లాంటి వాళ్లందరూ కూడా కేంద్ర మంత్రులుగా మంత్రులుగా ఎంపీలుగా వ్యవహరిస్తున్నారంటే దానికి కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. కేవలం హిందూ మతం అహంకారంతో హిందూ మతం అనే ముసుగులో హిందువులను రెచ్చగొట్టే విధంగా ఆర్ఎస్ఎస్ కనుసైగతో పనిచేస్తున్నటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా గాని ప్రధాన మోడీ గాని బిజెపి పార్టీ గానీ అంబేద్కర్ పేరు కూడా పార్లమెంట్లో వినడానికి ఇష్టపడట్లేదని తెలిపారు. రాజ్యాంగంలో సమాన హక్కులు రాజకీయ పదవుల్లో కూడా ఉంది కాబట్టే ఈరోజు బడుగు బలహీన వర్గం నుంచి వచ్చినటువంటి ప్రధాని నరేంద్ర మోడీ గాని మిగతా మంత్రివర్యులు కానీ పదవులను అనుభవిస్తున్నారు అదే బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశ రాజ్యాంగంలో సమాన హక్కులు కలిగించకపోయి ఉంటే వీళ్ళు అందరు ఇంత దూరం వచ్చే వాళ్లా అని ప్రశ్నించారు. ఈ విధంగా ఇలా మాట్లాడటం భారత రాజ్యాంగం అవమానించినట్లే ప్రస్తుత ఎన్నికల గాని స్వతంత్రం వచ్చినప్పుడు ఎన్నికలు గాని భారతదేశాన్ని 70 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రోజు కూడా అంబేద్కర్ గౌరవించింది తప్ప దుర్భాషలాడలేదు దేశి జనాభాలోని ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాలు అనబడే వాళు ్ళ కూడా అంబేద్కర్ రాజ్యాంగాన్ని పాటిస్తూ వస్తే కేవలం అమిత్ షా మాత్రం రెచ్చగొట్టే ప్రసంగాలు పార్లమెంట్లో చేయటం చాలా బాధాకరమైన విషయం దీన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తిగా ఖండిస్తూ ఇలాంటి మాటల్ని ప్రోత్సహించే విధంగా పార్లమెంట్లో గనుక ఉంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అంబేద్కర్ భక్తులు అభిమానులు అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఫాలో అయ్యే రాష్ట్ర నాయకులు దేశ నాయకులు అంత మన దేశంలో ఉన్నటువంటి అమూల్యమైన వ్యక్తిని ఇలా హేళన చేస్తున్నారని మన దేశ పరువు పోతున్నది అనే చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదని అమెరికన్ యూనివర్సిటీ లో సైతం అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించి అక్కడ ప్రజలంతా ఆయనను గౌరవిస్తున్నారు ఇతర దేశాలు అంబేద్కర్ గౌరవిస్తుంటే మరి భారతదేశం లో ఉన్న అమిత్ షా మాత్రం కించపరిచేలా మాట్లాడుతున్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే ఈ వ్యాఖ్యలు పై అమిత్ షాతో క్షమాపణ చెప్పించాలి దేశీ జనాభాలో అధికంగా ఉన్నటువంటి జనాభా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తారు మరి రాజ్యాంగాన్ని గౌరవించినవల్లు ఎవరైతే ఉన్నారో గతంలో బీజేపీ చెప్పినట్లు విధంగా భారతదేశాన్ని గౌరవించిన వాళ్ళు పక్క దేశాల కి వెళ్లిపోవచ్చు అని ఏదైతే చెప్పారో మరి ఆది అమిత్ షా గారికి కూడా వర్తిస్తుందని ప్రధాని మంత్రి గుర్తు చేస్తున్నాము కాంగ్రెస్ పార్టీ తరపున అని నాగరాజు చెప్పారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా చూడాల్సిందిగా ప్రధానికి బాధ్యత ఉందని తెలియజేస్తూ రానున్న రోజుల్లో ప్రతి దేశంలోనూ అంబేద్కర్ విగ్రహాలు పెట్టి పూజిస్తున్న పరిస్థితుల్లో మన దేశంలో పుట్టి మన దేశ రాజ్యాంగాన్ని సంపూర్ణంగా రాసిన నాయకుడికి అవమానం జరగడం మన భారతదేశానికి అవమానం జరిగినట్టుగా భావించాలని సొంటి నాగరాజు అన్నారు.దీనిపైన తర్వాత జరిగే పార్లమెంట్ సమావేశాలలో కచ్చితంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ఓబిసి ఛైర్మన్ గా డిమాండ్ చేస్తున్నాను అని నాగరాజు అన్నారు.

# సర్వ మానవాళికి శాంతి సందేశం క్రిస్మస్ : ఎమ్మెల్యే రాము

● సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. కూటమినేతలు



**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** క్రిస్మస్ అంటే మానవాళి అందరికీ శాంతి సందేశమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. జాకబ్ మోరియల్ చర్చ్ ఆధ్వర్యంలో గుడివాడ గుడ్ మెన్ పేటలో బుధవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మానవాళికి శాంతి సందేశం అందిన రోజె క్రిస్మస్ అన్నారు. క్రైస్తవ సోదరులందరూ క్రిస్మస్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ముందుగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో బైబిల్ కళాశాల ప్రొఫెసర్ కొడాలి విజయ్ కుమార్ విశ్వాసులకు క్రీస్తు సందేశాన్ని తెలియజేశారు. అనంతరం కూటమి నేతలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము, దైవ సేవకులు మరియు విశ్వాసులకు తినిపించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి క్యాండిల్ సర్వ్ చేస్తూ.. క్రైస్తవ విశ్వాసులతో కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా జాకబ్ మెమోరియల్ చర్చ్ నిర్వహకులు పాస్టర్ వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో సమకూర్చిన నూతన వస్త్రాలను వృద్ధులు మరియు చిన్నారులకు ఎమ్మెల్యే రాము అందచేశారు. సెమీ క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీ ఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, దేవరపల్లి వినయ్, టిడిపి నాయకులు వేసపోగు ఇమ్మానుయేలు, ఏసేబు, వేసపోగు సుందరయ్య, రవీంద్ర, మహేష్, శ్యామ్, అందుగుల యేసు పాదం, వసంతవాడ దుర్గారావు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు, జాకబ్ మెమోరియల్ చర్చెస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో పాటు.. సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే వెనిగండ్ల

● నందివాడ మండలం ఇలపర్రు రెవెన్యూ సదస్సులో పాల్గొని.. ప్రజల నుండి భూ సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే..



**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర అభివృద్ధితో పాటుగా.. ప్రజల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మం॥ ఇలపర్రు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ముందుగా ఇలపర్రు గ్రామస్తులు, టిడిపి శ్రేణులు సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాము ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సదస్సులో ప్రజల నుండి భూ సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే రాము సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే .. సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం శాఖపరమైన చర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల రూపంలో ప్రభుత్వం పేద ప్రజల కోసం ఒక మంచి కార్యక్రమం రూపొందించిందన్నారు. భూముల రీ సర్వే పేరుతో గత వైకాపా ప్రభుత్వం అనేకచోట్ల అక్రమాలకు పాల్పడిందని ఎమ్మెల్యే రాము ఆరోపించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తూ, సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులో నందివాడ తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవో మల్లీశ్వరి, ఆర్.ఐ.గణేష్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, సీనియర్ నాయకులు చాట్రగడ్డ రవి, పార్టీ నాయకులు సువారి వెంకట రంగారావు, బాబురావు, ప్రభాకర్ రావు, పెంటయ్య, లక్ష్మీ ప్రసాద్, సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీ రంగమ్మ, మాధవ, సుంకర శీను, సత్యనారాయణ, సుంకర శ్రీధర్, చిన్నబాబు, మోషే, అక్కరావు, యండా వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు సువారి తారక, కూన వెంకట్ నాగరాజు గ్రామస్తులు, రెవిన్యూ శాఖ సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్స్ లో విజయం సాధించిన ఎన్టీఆర్ స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు



**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం, గాంధీ పార్క్ కోయంబత్తూర్, వినిసి పార్క్ మరియు గాంధీ పార్క్ స్కేటింగ్ రింక్ 62వ నేషనల్స్ ఛాంపియన్ రోలర్ హాకీ పోటీలు జరిగినవి. ఈ పోటీలలో ఎన్.టి.ఆర్. స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించినారు. వివరాల ప్రకారం కెడెట్ 7-11 బాలికల విభాగంలో 9 రాష్ట్రాల నుండి టీమ్ లు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ టీమ్ తరపున ఎన్నిక కాబడిన వి. ఆషిక, కె. కారుణ్య శ్రీ, జి. దివిష లు ఆంధ్రప్రదేశ్ టీమ్‌లో పాల్గొని అన్ని రాష్ట్రాలతో పోటీపడి వారి నైపుణ్యాన్ని చూపించి ఆంధ్రప్రదేశ్ టీమ్ ఫైనల్స్ కు చేరుకుని పంజాబ్ రాష్ట్రం టీమ్‌తో తలపడి వెండి పతకం సాధించినారు. అదే విధంగా కెడెట్ 7-11 మిక్స్‌డ్ బాలికల విభాగంలో 8 రాష్ట్రాల నుండి టీమ్లు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ టీమ్ తరపున ఎన్నిక కాబడిన వి. ఆషిక, కె. కారుణ్య శ్రీ లు ఆంధ్రప్రదేశ్ టీమ్ లో పాల్గొని అన్ని రాష్ట్రాలతో పోటీపడి వారి నైపుణ్యాన్ని చూపించి సెమీ ఫైనల్స్ కు చేరుకుని మహారాష్ట్ర టీమ్‌తో తలపడి వారి ప్రతిభను కనబరిచి కాంస్య పతకం దక్కించుకున్నారు. ఎన్.టి.ఆర్. స్టేడియం స్కేటింగ్ కోచ్ వి. రాజా శిక్షణలో ఈ క్రీడాకారులు విజయాన్ని సాధించినారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మరియు సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లు విజయం సాధించిన క్రీడాకారులను అభినందించినారు. అదేవిధంగా స్టేడియం స్కేటింగ్ కోచ్ వి. రాజా నేషనల్ కోచ్‌గా ఎన్నిక కాబడి అక్కడ జరిగిన మ్యాచ్‌లకు ఇటు స్టేడియం కోచ్‌గా మరియు అటు నేషనల్ కోచ్‌గా వారి యొక్క భాద్యతను నిర్వర్తించి వారి ఆధ్వర్యంలో ఈ విజయాన్ని సాధించినందుకు గాను ఆయనను ప్రత్యేకంగా అభినందించినారు.

# గుడివాడ ప్రెస్‌క్లబ్ ఫోన్ నెంబర్ల బ్రోచర్ అవిష్కరించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఎ.పి.యు.డబ్ల్యు.జె అనుబంధం గుడివాడ ప్రెస్‌క్లబ్ నూతనంగా విలేకర్ల ఫోన్ నెంబర్లు వేసిన బ్రోచరును విడుదల చేయడం వల్ల నకిలీ విలేకర్ల బెడద తప్పుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం ఉదయం స్థానిక రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే వెనిగండ్ల స్వగృహంలో ఎ.పి.యు. డబ్ల్యు.జె అనుబంధం గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గూడపాటి రాజు, ఎం.డి జబీవుల్లా అధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గ విలేకరుల ఫోన్ నెంబర్లు బ్రోచరను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంత మంది నకిలీ విలేకర్లు సోషల్ మీడియాలో సొంత ప్రయోజనాల కోసం వ్యక్తులు, కార్యాలయలు, సంస్థలపై అసత్య ప్రచారాలు చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమయంలో నిజమైన విలేకరుల ఫోన్ నెంబర్ల బ్రోచర్ విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పొట్లూరి కృష్ణారావు, చాగంటి దేవేంద్రుడు, యూనియన్ జిల్లా నేతలు చాట్రగడ్డ విజయ్‌ప్రసాద్, పాత శ్యామ్, నాయకులు మాగంటి వెంకటేశ్వరావు, గూడపాటి గోపాలకృష్ణ, వీర్ల శ్రీనివాస్‌యాదవ్, ఓలేటి రాజేష్, కుమార్, జోషప్ తంబి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో.. గుడివాడ ఫిట్ జోన్ లిఫ్టర్ల ప్రతిభ..




**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఈనెల 15వ తేదీ ఆదివారం విజయవాడలో జరిగిన కృష్ణ, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ -2024 పోటీల్లో గుడివాడ ఫిట్ జోన్ జిమ్ బిల్డర్లు ప్రతిభ చూపి పతకాలు గెలుచుకున్నారు. 70 కిలోల శరీర బరువు విభాగంలో ఎస్. దిలీప్ రజత, 75 కిలోల శరీర బరువు విభాగంలో ఎం. నాగబాబు రజత పతకాలు సాధించారు. 80ప్లస్ విభా గంలో వి. తరుణ్ కుమార్ ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారు. ఉమ్మడి జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన బిల్డర్లను ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ప్రాంగణంలో సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ మహమ్మద్ సైదా, ప్రముఖ వైద్యుడు డాక్టర్ మలిరెడ్డి రవి, వ్యాపారవేత్త గంటా సురేష్ గురువారం ఉదయం అభినందించారు. బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇప్పటికే తమ జిమ్ తరుపున అనేక పతకాలు గెలుచుకున్నామని కోచ్ మహమ్మద్ సైదా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిమ్ లిఫ్టర్లు, సభ్యులు, జిమ్ ప్రమోటర్ ఎల్. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ..



**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల పెదఆవుటపల్లి వారిచే, కీ.శే. డా॥ తిపిర్నేని లక్ష్మి పెరుమాళు ్ళ, కీ.శే. ప్రభావతి మరియు కీ.శే. డా॥ చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్థం ప్రతి మొదటి మరియు మూడవ ఆదివారాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో భాగంగా డిశంబరు 1వ తేదీన నిర్వహించిన వైద్య శిబిరంలో క్లబ్ కౌన్సిలర్ రొటేరియన్ డా. పొట్లూరి విశ్వేశ్వరరావు గారిచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడినవి. పరీక్షింపబడిన వారిలో కళ్ళజోళ్ళు అవసరమైన వారికి క్లబ్ తరపున రొటేరియన్ యలమంచిలి నాగేశ్వరరావు స్పాన్సర్ చేయుటకు సిద్ధపడి రు.15,000లు విలువైన కళ్ళజోళ్ళను ఉచితంగా అందించారు. ఈ కళ్ళజోళ్లను క్లబ్ కౌన్సిలర్ రొ. జి.బాబు శ్రీకర్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ వై.నాగేశ్వరరావు మరియు పాస్ట్ ప్రెసిడెంట్స్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పథకాలు సాధించిన డా॥ కె.కె.ఆర్ గౌతమ్ స్కూలు విద్యార్థులు..




**గుడివాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** ఈ నెల జరిగిన 62వ నేషనల్ రోలర్ అండ్ ఇన్ లైన్ హాకీ చాంపియన్ షిప్ కోయంబత్తూర్‌లో ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగిన పోటీలలో పాల్గొన్ని ఘనమైన ప్రతిభను డా॥ కె.కె.ఆర్. గౌతమ్ స్కూలు విద్యార్థులు కనబరిచారని ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. క్యాడిట్ బాలికల విభాగంలో 5వ తరగతి చదువుతున్న పి. కారుణ్య రజిత పథకం, మరియు మిక్స్ టీమ్ లో కాంస్య పథకం, పి. వన్నిక రజిత పథకం కైవసం చేసుకున్నారు. జూనియర్ బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఇ. నిఖిల కాంస్య పథకం, సాధించారు. ఇంతటి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మరియు కోచ్ పి.ఎన్.వి.ఎన్. అయ్యప్ప లను పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# 22న ది పి ఎం పి అసోసియేషన్ సమావేశం జయప్రదం చేయండి:జిల్లా అధ్యక్షులు కొప్పాడి శివప్రసాద్

**కాకినాడ,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కాకినాడ జిల్లా 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11:00 లకు కాకినాడలో నిర్వహిస్తున్నట్లు ది పి.ఎం.పి అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కె ఎస్ ప్రసాద్ తానీషా తెలిపారు. కాకినాడలోని గాంధీ నగర్ ఒంటిమామిడి జంక్షన్ లో గల క్షత్రియ పరిషత్ కళ్యాణ మండపంలో నిర్వహించే కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.బి టి.రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ అధ్యక్షతన రాష్ట్ర నాయకులు ఇతర జిల్లాల నాయకులు కాకినాడ జిల్లాలో ఉన్న అన్ని మండలాల పీఎంపీ సభ్యులు సమయానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు: నారా భువనేశ్వరి



**కుప్పం,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు.. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు.

# బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ● హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ● హాస్టళ్లలో ఖాళీగా ఉన్నపోస్టుల భర్తీకి చర్యలు ● వసతి గృహాలను తరుచూ తనిఖీ చేయండి ● డీబీసీడబ్ల్యూవోలకు మంత్రి ఆదేశం ● టెన్త్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రావాల్సిందే ● రాత్రిళ్లు హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్ ● స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం : మంత్రి సవిత





**అమరావతి,డిసెంబర్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చడానికి ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్ల ఖాళీగా ఉన్నపోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై హెల్త్ డైరీ నిర్వహించాలని ఆదేశించారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై అనే అంశంపై డీబీసీడబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలతో మంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల హాస్టళ్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, డీబీసీడబ్ల్యూవోలు తరుచూ హాస్టళ్లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు హాస్టళ్ల పరిశీలనతో హెచ్ డబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. దీనివల్ల అటు హాస్టళ్ల నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. డీబీసీడబ్ల్యూవోల తనిఖీలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ యాప్ లో డీబీసీడబ్ల్యూవోలు చేసిన తనిఖీల వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. తాను కూడా గడిచిన 6 నెలల కాలంలో 70 హాస్టళ్ల వరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. హాస్టళ్ల తరుచూ ఉన్నతాధికారులు సందర్శించడం వల్ల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తుంటారని వెల్లడించారు.హాస్టల్ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఇందుకోసం పంచాయతీ, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. అవసరమైతే మున్సిపల్, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సేవల అందించేలా కలెక్టర్ల నుంచి ఉత్తర్వులు జారీచేయిస్తామన్నారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లు పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి స్పష్టంచేశారు.

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో మరుగుదొడ్ల నిర్మాణం..** స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ఆయా హాస్టళ్లలో స్థలంతో పాటు నీటి సదుపాయం కలిగి ఉండాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఆయా హెచ్ డబ్ల్యూవోలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాలన్నారు. హాస్టళ్లలో ప్రస్తుతమున్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రం లేకుండా విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని మంత్రి హెచ్చరించారు. వంట గదులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, తడి లేకుండా చూసుకోవాలని తెలిపారు. శీతాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ఆహారంతో పాటు గోరువెచ్చటి తాగునీరు మాత్రమే అందించాలని మంత్రి ఆదేశించారు.

**హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్..** విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి నెలా రెండు పర్యాయాలు స్థానిక పీహెచ్సీ సిబ్బంది చేత విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సెలవులకు ఇంటికెళ్లి తిరిగి వచ్చే విద్యార్థుల ఆరోగ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రాత్రి సమయాల్లో పోలీసులతో హాస్టళ్ల చుట్టు పక్కల పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు పోలీసు భద్రతలో ఉన్నామన్న భావన కలుగుతుందన్నారు. అదే సమయంలో హాస్టళ్ల చుట్టూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చునన్నారు.

**వంద శాతం ఫలితాలు సాధించాల్సిందే...** విద్యా ప్రగతి ఆధారంగా టెన్త్ విద్యార్థులను ఏ, బీ, సీ గ్రేడ్ లు గా విభజించినట్లు పలువురు హెచ్ డబ్ల్యూబోలు మంత్రి సవితకి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మరో మూడు నెలల్లో జరిగే టెన్త్ పరీక్షల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై దృష్టి సారించి, ఏయే సబ్జెక్టులో వెనుకబడిన ఉన్నారో గుర్తించి వారికి స్టడీ మెటీరియల్ ఇవ్వడంతో పాటు ట్యూటర్లతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు.

**దాతల సాయం తీసుకోండి...** బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, అదే సమయంలో ఎంపీ ల్యాడ్స్, సీఎస్ఆర్ నిధులతో పాటు దాతల సాయం కూడా తీసుకోవాలని మంత్రి సవిత సూచించారు. తమ జిల్లాల పరిధిలో ఉన్న హాస్టళ్ల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం ఎంపీలను కలిసి వినతిపత్రాలు అందించాలని డీబీడబ్ల్యూఎస్ వోలను సూచించారు. ఇప్పటికే పలువురు ఎంపీలను తాను లేఖలు రాసినట్లు తెలిపారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం కలెక్టర్లను కలిసి జిల్లాలో ఉన్న పరిశ్రమల నుంచి నిధులు సేకరించాలన్నారు. వాటితో పాటు స్థానికంగా ఉన్న దాతలను కూడా సంప్రదించి, విరాళాలు సేకరించాలన్నారు. వారిచ్చే నిధులతో కొనుగోలు చేసిన హీటర్స్, వాటర్ ప్లాంట్లపై వారి పేర్లు రాయాలని సూచించారు.

**డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు..** డ్రగ్స్ వల్లే కలిగే అనర్థాలపై హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సవిత తెలిపారు. సీఐ, ఎస్ఐ వంటి అధికారులను పిలిచి డ్రగ్స్ వినియోగిస్తే చట్టపరంగా తీసుకునే చర్యలు, ఆరోగ్య సమస్యలపై వైద్యులతో వివరించాలని మంత్రి వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ అదనపు సహాయ సంచాలకులు చంద్రశేఖర్ రాజు, జేడీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188